సంపుటం 12 సంచిక 252

రిజిస్టర్ నం. H45 స్థాపితము 1923

గోలకొండపత్రిక

2—10—1959 హైదరాబాదు శుక్రవారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ

4 పేజీలు 7 నయాపైసలు

కార్పొరేషన్ సరసధర దుకాణాలు

చక్కెర, ఆహార ధాన్యాల పంపకం

హైదరాబాద్, అక్టోబరు 1: పంచదార కొరతను తగ్గించేందుకు గాను హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తన పర్యవేక్షణలో గల సరసధర దుకాణాలు తదితర షాపులద్వారా చక్కెరను విక్రయించేస్తున్నది. ఈ దుకాణాలనుండి ఎవరైనను ఎట్టికూపను అవసరంలేకుండా తడవకు ఐదుశేర్ల బియ్యం మూడుసేర్ల గోధుమ ఒకసేరు పంచదారను పొందవచ్చును. వారానికి ఒకతడవ ఆహార ధాన్యాల కొనుగోళ్లు దలచే వారు ఆ ప్రాంతపు కార్పొరేషన్‌నుండి సర్టిఫికెటును పొందాలి. మున్సిపల్ వార్డుకు ఒకటిచొప్పున 56 సరసధరదుకాణాలు ఇవికాక 16 దుకాణాలను తన కంట్రోలులో మున్సిపాలిటీ నడుపుతున్నది.

పిల్లలను సినిమాలకు పంపరాదు

శ్రీమతి లలితా సచార్ సలహా

హైదరాబాద్, అక్టోబరు 1: పిల్లలను సత్యవ్రతులుగా, ఉత్తమ గుణాలు కలవారినిగా, పెద్దలమాటలు వినేవారినిగా తయారు చేయాలని ఇది తల్లిదండ్రుల బాధ్యతఅని శ్రీమతి లలితాసచార్ బాల్‌కన్‌జీ వారి ఉత్సవ సంవత్సరంగా కోరారు. గాంధిజీ సరోజినీ దేవిలాంటి మహాత్ముల జీవితచరిత్రలను పిల్లలచే చదివించి వారు వానినుండి ఉత్సాహాన్ని పూరించుకొనేలా చేయాలని పిల్లలను తల్లులు సినిమాలకు పంపరాదని అందువల్ల భవిష్యత్‌పౌరులగు వారి జీవితాలను తెరగొట్టి వారి క్షేమసన్నులై చెడుభావాలను వేసిన వారమవుతామని హెచ్చరించారు.

10/9/23

నోరులేని మూగజీవాల వధించే రాక్షస స్వభావం నశించాలి

వచ్చే 6 నెలలకు దిగుమతి విధానం

పెద్దమార్పులేమీ లేకుండా ప్రకటన

న్యూఢిల్లీ, అక్టో 1

అక్టోబరునుండి 1960 మార్చి వరకు ఆరునెలలపాటు అమల్లో ఉండే దిగుమతుల విధానము నిన్న ప్రకటించబడింది. కొద్ది పాటి మార్పులు తప్ప ప్రధానమయిన మార్పులేమీ లేవు.

కేబుల్స్, వంపులు, స్లీపింగ్ పౌడరు, వాటర్ మీటర్లు మున్నగు వాటి దిగుమతుల కోటాలు తగ్గించబడ్డాయి- వాన్‌ఫ్రెస్ ఖనిజాలు, తుక్కు ఇనుము, యంత్రాల స్పేర్ పార్టులు, మోటారు భాగాలు, మరికొన్ని వస్తువుల దిగుమతి కోటాలు అధికం చేయబడ్డాయి-

ముడి ఫిలిం దిగుమతికోటా 60 శాతం నుండి 66 3/4 శాతానికి పెంచారు- ఫొటోగ్రాఫిక్ నెగెటివ్-ప్రింటింగ్ పేపర్ దిగుమతి కోటా 25 శాతం నుండి 33 1/3 శాతానికి పెంచారు-

డ్రగ్గులు, మందుల దిగుమతి కోటాలు తగ్గించారు- కాని కొద్దిగా కొన్ని ఔషధ వస్తువులకు దిగుమతిలైసెన్సులు ఎక్కువ చేయబడ్డాయి- కాగా ఆ తగ్గింపు, యీ హెచ్చింపు పరిపుచ్ఛబడింది- చిన్నతరహా పరిశ్రమలపట్ల శ్రద్ధచూపబడుతున్నది-

పాకిస్తాన్ నుండి దిగుమతులకు చెందిన లైసెన్సు నిన్నటితో ముగిసింది. అది తిరిగి పొడిగించబడింది- కొమ్ములు, చర్మాలు అఫ్‌గనిస్థాన్ నుండి కూడా దిగుమతి చేయించుకోడానికి అనుమతింపబడింది-

పుస్తకాల దిగుమతి నిబంధనలు పడలింపబడుతాయి-

న్యాయమూర్తి రంగనాథం శెట్టికి వీడ్కోలు

హైదరాబాద్, అక్టో 1

ఆంధ్రప్రదేశ్ హైకోర్టులోని న్యాయమూర్తి రంగనాథం శెట్టి అక్టోబర్ 10వ తేదీన రిటైరవుతున్నారు. 1957 లో ఆయన న్యాయమూర్తిగా నియమించబడినారు.

ఆయనకు వీడ్కోలివ్వడానికి ఏర్పాటుచేయబడిన సభలో జస్టిస్ రంగనాథం శెట్టి ప్రసంగిస్తూ ప్రజాస్వామ్యంలో కోర్టులో న్యాయమూర్తుల్ని "యువర్ లార్డుషిప్" మైలార్డు, "యువర్ వర్‌షిప్" మున్నగు గౌరవపదాలతో సంబోధించడం అవసరమో కాదో పరిశీలించాలన్నారు

అయితే వారవటిమ లేనప్పుడు లేక విరామంలోనూ పరిస్థితి ఆధ్వాన్నం కాకుండా చేయడానికి యీ పదాలు ఉపయోగపడుతాయని ఆయన నన్నారు. [నవ్వులు].

ఈ వీడ్కోలు సభకు న్యాయవాదుల సంఘాధ్యక్షుడు శ్రీ ఆర్-వి- రామారావు అధ్యక్షత వహిస్తూ న్యాయమూర్తి శెట్టిసేవలకు కోపార్లు అర్పించారు- సంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్- సూర్యప్రకాశం వందనాలర్పించారు-

పర్కాల మున్సిపల్ కమిటీ రద్దు

హైదరాబాద్, అక్టో 1

పర్కాల పట్టణ మున్సిపల్ కమిటీని రద్దుచేయుటకు, సంవత్సరంలోగా ఈ కమిటీని పునర్ నిర్మించుటకు రాష్ట్ర గవర్నరు ఆదేశించారు.

ఆచరణలో విస్మరణ, ఉపన్యాసాల్లో సంస్మరణ: బాపూజీ! ఇదేనా నీ జయంతి?

మానవుడు 'మానవుడు'గా మనగలుగాలని రాష్ట్రగవర్నర్ ఉద్బోధ

హైదరాబాద్, అక్టోబర్ 1

నిర్దిష్టమైన ఉద్దేశ్యంతోనే ప్రకృతివన్య జీవజాలాన్ని ప్రసాదించినది. మనుష్యులు వానిని వధించకుండా రక్షించాలి, జీవకారుణ్య భావాన్ని పెంపొందించుకోవాలి అని రాష్ట్ర గవర్నర్ భీమసేన సచార్ నేడు ఉద్బోధించారు.

జూబ్లీహాలులో ఆంధ్రప్రదేశ్ షికార్ క్లబ్ ఏర్పాటుచేసిన వన్య జీవజాల రక్షణోత్సవానికి అధ్యక్షత వహిస్తూ వీని పరిరక్షణగూర్చి నేడు భిన్నమైన అభిప్రాయాలుకలవన్నారు "ఏనుగులు లాంటి జంతువుల వధించిన వానిదంతాలు ఎముకలు పనికివస్తాయని అనేవారు, మరికొన్నిరకాల జంతువుల వేటాడిన మనకు వాని చర్మాలు లభిస్తాయని అనేవారు నేడు లేకపోలేదు. ఇందువల్ల మనకు కలుగబోయేనష్టం ఏమీఉండకపోవచ్చును. కాని ఒక విషయం గ్రహించాలి. వీనిని ప్రకృతి ప్రత్యేకమైన ఉద్దేశ్యంతోనే ప్రసాదించినది. వానికి ఈప్రపంచంలో మనగలుగడానికి స్థానంఉన్నది." అని అన్నారు గవర్నర్.

ప్రతిపక్షి లేక జంతువు ఏదో ఒక ఉద్దేశంతో సృష్టింపబడినదని అంటూ వైనావిషయాన్నిఉదాహరించారువీరు ఈమధ్య వైవాలో కొన్నిరకాల పక్షులు పంటలనాశనం చేస్తున్నాయని చెప్పి వాని సంహారణకాండను ప్రారంభిస్తున్న అక్కడిప్రజలు అరిపారు. ఆ దేశంలో పక్షులేకరువైనాయి. పంటలు పక్షులు లేకపోయినా మరోవిధంగా ఎక్కువగా నష్టమైనాయి వానిని తెగుళ్లు వివిధకీటకాలు ధ్వంసం చేశాయి. పక్షులుంటే కొన్నిరకాల కీటకాలను భక్షించి పంటలను కాపాడేవి. కాని అవిలేకపోవడంవల్ల కీటకాలు యథేచ్ఛగా విజృంభించాయి అని సూచించారు.

ప్రకృతి గృడ్డిదికాదు పక్షులు, జంతువులు మున్నగు ప్రాణులను ప్రత్యేకమైన ఉద్దేశ్యంతోనే సృష్టించినది. అడవుల్లో కొన్ని క్రూరజంతువులున్నా అవి మనుష్యుల తోలికరావు. వానికి శత్రుభావం వీరిపట్లలేదు. అందువల్ల అడవి జంతువులను పక్షులను ఇతరజీవజాలాన్ని యథాప్రకారంగా ఉండనివ్వాలి అని అన్నారు గవర్నర్. ప్రకృతి రమణీయకత అడవులలోనే ఉన్నదని వర్ణించారు.

శ్రీ గోపాల్ రావు ఎక్బోటే ప్రసంగిస్తూ వన్యజీవజాల సంరక్షణతత్వం పూర్వకాలంనుండి ప్రచారంలోకలదని ఇది మనదేశానికి క్రొత్తకాదని అన్నారు. 25 వందల ఏండ్లకింద బుద్ధుడు అతర్వాత మహావీరుడు గాంధీజీ దీనిని ప్రచారం చేశారన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో నేటినుండి వన్యజీవుల రక్షణ వారం ప్రారంభించబడినది. రాష్ట్ర ఆటవిక శాఖవారు ఈసందర్భంగా ఒక ఉద్రేగింపుతీరు వ్యవసాయ అటవీశాఖమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి, రాష్ట్ర అడవుల సంరక్షణ ప్రధానాధికారి దౌలత్-రాయ్ ఈవారోత్సవాన్ని విజయవంతం చేయాలని ప్రజలనుకోరుతూ సందేశాల ఇచ్చారు- ప్రకృతిని విధ్వంసం చేసే హక్కు మనకు లేదని చంపడం నేరమని అందులో వేట పేర ఆనందం పేర నోరులేని మూగ జీవాల చంపడం ఇంకా ఘోర అపరాధమని వీరన్నారు. వన్యజీవజాలం జాతి యొక్క ఆస్తి అని దీనిని రక్షించాలని కోరారు.

మరి రెండు ఆహార మండలాలు

మద్రాసు, అక్టో 1

దక్షిణ ఆహార మండలాన్ని యథాతథంగా ఉంచడంతోపాటు కేంద్రంమరో రెండుమండలాలు పశ్చిమ మరియు తూర్పు రాష్ట్రాలకై యేర్పరచనున్నది. పశ్చిమ మండలంలో బొంబాయి మధ్యప్రదేశ్, తూర్పు మండలం బెంగాల్, ఒరిస్సాలు ఉంటాయని మద్రాసు రాష్ట్ర ఆహారమంత్రి భక్తవత్సలం నేడు పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

కొత్తగా ఈమండలాలు ఏర్పరచబడనిచో మద్రాసు రాష్ట్రం దక్షిణాహార మండలం రద్దుకు తిరిగి కోరగలదన్నారు.

ప్రత్యేక విదర్భకు శ్రీకాళేశ్వరరావు వ్యతిరేకత

కారణంతిరిగి తెలంగాణా ఉద్యమం

హైదరాబాద్, అక్టోబర్ 1

హిందీ వారోత్సవాలకు ఇక్కడ ప్రారంభోత్సవం చేస్తూ రాష్ట్రశాసనసభ స్పీకర్ శ్రీ కాళేశ్వరరావు ప్రత్యేక విదర్భరాష్ట్రం కూడదన్నారు. ఈ కోర్కె అంగీకరించబడినచో తిరిగి ప్రత్యేక తెలంగాణా డిమాండు. కొనసు మైసూర్ రాష్ట్ర విభజన ప్రతిపాదనకూడా బయలు వెడలగలవన్నారు.

స్వామి రామానందతీర్థ ఈ ఉత్సవాలకు అధ్యక్షత వహిస్తూ పెద్ద యూనిట్లలో చిన్న ప్రాంతాలు కలుపబడిన సమాజంగా ప్రజలకు కలుగు భయ సందేహాలకు విదర్భ రాష్ట్ర వాంఛ నిదర్శనమన్నారు.

మానభంగ నేరానికి కొరడా దెబ్బల శిక్ష

కరాచీ, అక్టో 1

స్త్రీపట్ల నేరాలకు పాల్పడు న్యాయశాస్త్రం ప్రకారం విధించే శిక్షతో పాటు కొరడాదెబ్బలను గూడా చేర్చాలని పాకిస్థాన్ లా కమిషన్ ప్రభుత్వానికి సిఫారుచేసినది.

అమలాపురం, ప్రొద్దుటూర్లలో ఎన్నికల కొట్లాటలు

హిందుపూర్‌లో 19మందిఅరెస్టు

హైదరాబాద్, అక్టో 1

తూర్పుగోదావరి జిల్లా అమలాపురం మునిసిపల్ కౌన్సిల్ ఎన్నికలు ముగిసిన వెంటనే ఆశిపార్లలో సెప్టెంబరు 28 వ తేదీరాత్రి హరిజనులలో రెండువర్గాలవారిమధ్య కొట్లాటసంభవించింది. పోలీసులు తక్షణమే పరిస్థితిని అదుపులోనికి తెచ్చారు.

మరో ఎన్నికల కొట్లాట సెప్టెంబరు 29 వ తేదీనాడు ప్రొద్దుటూరులో జరిగింది- మునిసిపల్ ఎన్నికలలో ఓడినఅభ్యర్థిని-నారాయణరెడ్డివర్గానికి గెలిచిన అభ్యర్థి జి- తిరుపాలరెడ్డి వర్గానికిమధ్య కొట్లాట జరుగగా పోలీసులు వచ్చి చర్యతీసుకున్నారు-

హిందుపూరులో 29 వ తేదీన జరిగిన ఎన్నికల కొట్లాట సందర్భంగా రెండువర్గాలకూ చెందిన 19 మంది అరెస్టయ్యారు.

పరిశ్రమల అభివృద్ధికి "సామర్థ్యం-సంక్షేమం ఒడంబడిక"

యజమానులకు, కార్మికులకు కేంద్ర కార్మిక మంత్రి శ్రీ నందా సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 1

ఏ పరిశ్రమగాని ఆటు కార్మికులకు, ఇటు యజమానులకు అనుకూలంగా అభివృద్ధిచెంది సమర్థవంతంగా నడవాలంటే యజమానులు, కార్మికులమధ్య సంక్షేమ వ్యవహారాలకు, పని సామర్థ్యానికీ సంబంధించిన ఒక ముసాయిదా ఒడంబడిక కుదరడం అత్యవసరమని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నిన్న జాతీయ ఉత్పాదక సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

పరిశ్రమ యజమానులు చాయకులు వర్కర్లలో సరైన సామర్థ్యం ఉండడంలేదని ఫిర్యాదు చేస్తున్నారు; ఇటు కార్మికులు తమకుతగిన సంక్షేమ సౌకర్యాలు జీతాలులేని కంప్లెయింటు చేస్తున్నారు. ఈ పరిస్థితిలో రెంటినీకలిపి వర్కర్లనుండి సామర్థ్యాన్ని యజమానులనుండి సంక్షేమ సౌకర్యాలనూ సాధిస్తూ పరిశ్రమను అభివృద్ధికి తేగల ఒక ఒడంబడిక అవసరమని తోస్తున్నదని శ్రీ నందా వివరించారు. ఈ సలహాను యజమానులుగాని వర్కర్లుగాని పాటించకపోతే తాను బలవంత పెట్టేదిలేదనీ కాని ఏ పక్షంవారైనా తనవద్దకు ఫిర్యాదులతోవస్తే ఇదొక్కటే సూచన చేయగలననీ శ్రీ నందా అన్నారు-

సామర్థ్య-సంక్షేమ ముసాయిదా స్మృతిని కార్మికశాఖ తయారుచేసి యజమానులకు కార్మిక సంస్థలకు అభిప్రాయాలకు పంపగా క్రమశిక్షణ స్మృతి ఎలా పనిచేస్తుందో ఇంకా చూడాల్సి ఉన్నందున ఇది ఇప్పుడేఅవసరంలేదని యజమానులు అన్నారట. జాతీయ ఉత్పాదక సంఘంకూడా ప్రస్తుతానికి స్మృతి అవసరం లేదన్నదట. ఈ నిరాకరణపట్ల కార్మికమంత్రి ఆశ్చర్యం వెల్లడించారు-

యజమానులు, కార్మికులుకూడా ఇలాంటి ఒప్పందానికి నిరాకరణ చూపారంటే దాన్ని పూర్తిగా ఆలోచించి తరిచి చూడాలనే ఉద్దేశంతోనే నని భావిస్తున్నాను. అందులో ఏ మార్పులు కావలసివచ్చి చివరకు ఒడంబడిక స్వరూపం ఎలా తయారైనప్పటికీ పరిశ్రమల అభివృద్ధికి ఇలాంటి సామర్థ్యం-సంక్షేమంఒడంబడికతప్పని సరిఅని నా అభిప్రాయం అని శ్రీ నందా చెప్పారు. ఉత్పత్తిపెంచి ఉత్పత్తి ఖర్చు తగ్గించేట్లు కార్మికులు పనిచేస్తే తప్ప కార్మికులు కోరినవి యజమానులకు కోపకారణాలు కాకుండా ఉండవు. యజమానులు తమ కోర్కెలు తీరిస్తేతప్ప కార్మికులు సామర్థ్యం చూపరు. అందువల్ల సామర్థ్యం పెంపుదలకు సంబంధించిన చర్చలో కార్మికుల సంక్షేమ సౌకర్యాలను గురించిన అంశం ఉండాలని తన అభిప్రాయమని శ్రీ నందా వివరించారు కార్మికులుగాని యజమానులుగాని తమ వరకు తాము చేయవలసినపని చేయకుండా ఎదుటి వారిమండి తాము కోరినపని సాధించాలనుకోడం కూడదనికూడా ఆయన హెచ్చరించారు-

గమనిక

మహాలయ అమావాస్య సందర్భంగా నేడు మా కార్యాయానికి సెలవు కావున రేపటిపత్రిక వెల్వడదు.

గో.ప.మే

విదేశీ ప్రయివేట్ పెట్టుబడి ఆవశ్యకత

పెరుగుతున్న ఆర్థిక వ్యవస్థగల ఇండియా దీన్ని గుర్తించినదని శ్రీ ఎ. కె. రాయ్

వాషింగ్‌టన్, అక్టో 1

భారత ప్రభుత్వ ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ ఎ- కె- రాయ్ నిన్న యిక్కడ అంతర్జాతీయ ఆర్థిక కార్పొరేషన్ సమావేశంలో ప్రసంగిస్తూ పెరుగుతున్న ఆర్థిక వ్యవస్థకు విదేశీ ప్రయివేటు పెట్టుబడి ప్రాముఖ్యం ఎన లేనిదనీ "మేము దీనిని గుర్తించే ప్రథమ, ద్వితీయ పంచవర్ష ప్రణాళికల్ని రూపొందించాము" అని పేర్కొన్నారు.

భారతదేశం విదేశీ పెట్టుబడిని ఆహ్వానించడానికి అవేకచర్యల్ని గయికొన్నది. అందులో పన్నుల విషయంలో కొంత సౌలభ్యం కల్పించబడింది, ఈ ప్రయివేటు పెట్టుబడి ప్రవహించడంలో అంతర్జాతీయ ఆర్థిక కార్పొరేషన్ పాత్ర గణనీయమయినది.

భారతదేశంలో ప్రభుత్వ ప్రయివేటు రంగాలమధ్య అంతగా వ్యత్యాసం చూపబడదని ఆయనన్నారు. ఎవరు ఏమిచేశారన్నది ప్రశ్న కాదనీ, ఎంతపనిజరిగిందనే దృష్టిలో దీన్ని ఆలోచించాలనీ శ్రీ రాయ్ అన్నారు-

ప్రభుత్వ రంగంలో పెద్ద పరిశ్రమల్ని నెలకొల్పి అభివృద్ధి పరచాలని భారత దేశములో సంకల్పించబడుతున్నది— ప్రయివేటు పరిశ్రమలకు మాత్రం హానిజరగదు.

తుఫాన్ మరణాలు సంఖ్య 3265 కు పెరుగుదల

జపాన్‌లో మంచి నీటికరవు, పైగా వ్యాధుల ప్రాబల్యం కూడా

టోకియో, అక్టో 1

గడచిన శనివారం రాత్రి మధ్య జపాన్‌ను సర్వనాశనం చేసిన తుఫానులో మరణించిన వారిసంఖ్య 3265 కు పెరిగింది. కనిపించనివారు ఇంకా 1773 మంది ఉన్నారు.

ఈ ఘోరానికి తోడు పులిమీద పుట్రి అన్నట్లు భేదులు తదితర వ్యాధులు, అంటురోగాలు కూడా జపానులో తుఫాను బాధితులకు వ్యాపిస్తున్న ప్రమాదం పర్వడుతున్నది. ఈవ్యాధుల ప్రమాదంనుండి ప్రజల్ని కాపాడడానికి 2 వేలమంది డాక్టర్లు, నర్సులు శిక్షకులు తుఫాన్ పీడిత ప్రాంతాలలో పని చేయడానికి నియుక్తులయ్యారు.

అమెరికా సైనికశాఖ వారు 38 హెలికాప్టర్ లద్వారా తుఫాన్ పీడిత ప్రాంతాలకు సప్లయిచేరవేస్తున్నారు.

తుఫాన్ పీడిత ప్రాంతాల్లో మంచి నీటి కరువేర్పడింది. జపానులో ఇంకా రాకపోకలసౌకర్యాలుకుదుటపడలేదు.

జపాన్ లో 1934 లో కూడా ఘోరమయిన తుఫాన్ ఒకటి సంభవించింది. కాని అప్పుడు చనిపోయిన వారిసంఖ్య 2866. ఈసారి మరణాలు ఆసంఖ్యను కూడా మించాయి.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ, అక్టో 1

భారత ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయిన భువనేశ్వర్ ప్రసాదుతో నేడు రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ రాష్ట్రపతి భవనంలో ప్రమాణ స్వీకారం చేయించారు,

ఉప రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ రిటయిర్ అవుతున్న సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి సుధీర్ రంజన్ దాస్, న్యాయమంత్రి ఎ-కె- సేన్, సుప్రీంకోర్టు జడ్జీలు తదితరులు యీ కార్యక్రమాన్ని తిలకించారు.

దక్షిణ కొరియాలో తుఫాన్

747 మంది మృతి

సెప్టెంబరు 17 వ తేదీన దక్షిణ కొరియాకుకూడా తుఫాన్ ప్రమాదం దాపురించి 747 గురు చనిపోవడము, 177 మంది అదృశ్యులవడం, 3186 మంది గాయపడడంజరిగింది 984 00 మంది నిరాశ్రయులయ్యారు కూడా.

గద్వాల, అలంపురంతాలూకాలలో వాణిజ్య పంటలకు నష్టం

రైతుల పరిస్థితి చాలశోచనీయంగాతయారైనదని శ్రీసత్యారెడ్డి వివరణ

హైదరాబాద్, అక్టో 1

ఈ సంవత్సరము వర్షపాతము, వాతావరణము సరిగా ఉండని కారణంగా అలంపురం, గద్వాల తాలూకాలలోని వాణిజ్య పంటలు చాలవరకూ నాశనమయినవి.

రెవిన్యూ శిస్తు రెమిషన్లు యివ్వాలని కోరుతూ రైతుల ప్రతినిధులు రెవిన్యూ మంత్రికీ, మహబూబ్‌నగరం కలక్టర్‌కు విజ్ఞప్తి చేసుకొన్నారు.

రైతుల పరిస్థితి చాలఅధ్వాన్నంగా ఉన్నదని శ్రీ డి-కె- సత్యారెడ్డి ఎం-ఎల్-ఏ- అన్నారు- పంటలు పోవడముతో వారు ఏమీ చేయలేక పోతున్నారు. బతుకే దుర్భరమౌతున్నది- ప్రభుత్వం వెంటనే కలక్టర్ నుండి నివేదికను పొంది తగు చర్యల్ని గైకొనాలని ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు-

గత పది సంవత్సరాలలో రైతుల స్థితి చాల దిగజారిపోయిందనీ, అప్పుడు పండినంత పంట యిప్పుడు లభించడం లేదనీ, పురుగుపట్టి చాలపంట నాశనమౌతున్నదనీ యీసందర్భంలో శ్రీ సత్యారెడ్డి పేర్కొన్నారు-

యు.పిలో కృత్రిమ రబ్బరు ఫ్యాక్టరీ

13.5 కోట్ల విలువతో అమెరికా సాయంతో త్వరలో ఏర్పాటు

లక్నో, అక్టోబర్ 1

అమెరికా సాంకేతిక, ఆర్థిక సహాయాలతో 13 5 కోట్లవిలువ చేసే కృత్రిమ రబ్బర్ ప్లాంటు ఒకటి యు. పి లోని బరేలీ వద్ద ఏర్పాటు చేయబడుతుంది.

ప్రముఖ పారిశ్రామిక వేత్త శ్రీ తులసీదాస్ కిలాచంద్ యీవిషయాన్ని వెల్లడిస్తూ కేంద్ర ప్రభుత్వం యీ ప్లాంటు స్థాపనకు యీ వరకే అంగీకరించినట్లు తెలిపారు.

ఇటువంటి కృత్రిమరబ్బరు ఫ్యాక్టరీ ఆసియాలో కెల్ల ప్రథమం. దీనిలో ఏటా 20 వేలటన్నుల రబ్బరు తయారవుతుంది; 30 వేల టన్నుల వరకు ఉత్పత్తి పెంచవచ్చు.

ఈ కర్మాగారానికి ముఖ్యంగా కావలసింది ఆల్కహాల్- దేశములో విస్తరింపబడుతున్న పంచవర్ష పరిశ్రమద్వారా లభించే ఆల్కహాల్ కావలసినంత ఉంది. మరో అవసర వస్తువు రెంటీన్; ఇదికూడా ఉక్కు పరిశ్రమ ద్వారా దేశంలో లభిస్తున్నది.

కేరళ ఎన్నికలు

శ్రీమతి సుచేతా కృపలానీ రాక

త్రివేంద్రం, అక్టో 1

కేరళ ఎన్నికల సందర్భంగా కేంద్ర పి-సి-సి కి సహాయ పడే నిమిత్తం కాంగ్రెసు ప్రధాన కార్యదర్శిని శ్రీమతి సుచేతా కృపలానీ అక్టోబరు 10 న త్రివేంద్రానికి రానున్నది. ఎ-ఐ-సి-సి- సమావేశం నుండి తిరిగి వచ్చిన శ్రీ ఆర్. శంకర్ (పి-సి సి-అధ్యక్షుడు) ఈ విషయాన్ని నిన్న వెల్లడించారు-

శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి కూడా యీ నెల 11 న కేరళకు వస్తారు. ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల కమిటీతో ఆ ఒక్కరోజు చర్చిస్తారు. క్విలన్ లో ఆయన కాంగ్రెసు కార్యాలయాన్ని ప్రారంభిస్తారు.

ఎన్నికల మానిఫెస్టో తయారు చేసేందుకు పి సి-సి- ఎన్నికల కమిటీ 7 వ తేదీన ఎర్నాకులంలో సమావేశ మౌతుంది. మానిఫెస్టో తర్వాత హైకమాండు అంగీకారానికి పంపబడుతుంది.

కేరళలో కాంగ్రెసు మునుపటి కన్న ఎంతో బలపడిందని కూడా శ్రీ శంకర్ చెప్పారు.

క్షయవ్యాధికి డా॥ పటన్‌కర్ నూత్న ఔషధం

హైదరాబాద్, అక్టో 1

క్షయవ్యాధి ముదిరినప్పటికీ నిరాశ అక్కరలేకుండా చికిత్సచేసి నయం చేయ వీలైన మందును స్థానిక డాక్టర్ శ్రీ ఎస్-వి- పటన్‌కర్ కనుగొన్నారు.

కొత్త మందు ఎంత సమర్థవంతంగా పనికివస్తుందో పరిశీలించి అవసర పరిశోధనలు జరుపడానికిగాను ఆయన ఉచితంగా క్షయవ్యాధి గ్రస్తులకు ప్రస్తుతం చికిత్స చేస్తున్నారు.

అవినీతి నేరాల విచారణకు ప్రత్యేక న్యాయమూర్తులు

న్యూఢిల్లీ, అక్టో 1

ప్రత్యేక పోలీసుశాఖ మోపిన నేరాలను మాత్రం విచారించడానికి మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్ రాష్ట్రాలు పూర్తికాలం పనిచేసే ప్రత్యేక న్యాయమూర్తులను నియమించాయి. కేంద్ర దేశీయాంగ మంత్రిత్వశాఖ కోర్కెపైన పై చర్య తీసుకోడం జరిగింది. న్యాయస్థానాలు హత్యలు, బందిపోట్లు, జైలు కస్టడీలో వున్న ముద్దాయిలకు సంబంధించిన నేరాల విచారణలో నిమగ్నమై వుండడం వల్ల యీ కేసుల విచారణలో ఆలస్యం జరుగుతున్నది. ఆ ఆలస్యాన్ని తొలగించడానికి పై చర్య తీసుకున్నారు.

పర్య పాధారణంగా ప్రత్యేక పోలీసు శాఖ తాలూకు పూర్తికాలం పనిచేసే వల్లకు ప్రాసిక్యూటర్లు ప్రత్యేక న్యాయస్థానాలు, మాజిస్ట్రేటు కోర్టులలో ప్రత్యేక పోలీసు శాఖ పెట్టిన కేసులను వాదిస్తారు కొన్ని ప్రత్యేక సందర్భాలలో మాత్రమే ప్రత్యేక న్యాయవాదులను పెట్టుకోడం కద్దు. హైకోర్టుల ఎదుటకు వచ్చే అప్పీళ్లు, రివిజన్ దరఖాస్తుల విషయములో రాష్ట్ర అడ్వకేటు జనరలు లేక వారి ప్రతినిధి యికముందు కూడ వాదిస్తారు.

అవినీతి, లంచగొండితనం; ద్రవ్యాపహరణ, మోసం, ఫోర్జరీ, అక్రమ ప్రవర్తనలను నిర్మూలించడానికి ప్రత్యేక పోలీసుశాఖ కృషిచేస్తున్నది. 1958 వ సంవత్సరంలో యీ శాఖ అవినీతికి సంబంధించిన 215 కేసులను, లంచగొండితనానికి సంబంధించిన 108 కేసులనూ, ద్రవ్యాపహరణకు సంబంధించిన 260 కేసులను, ఎగుమతి దిగుమతి నిబంధనల ఉల్లంఘన సందర్భంలో 62 కేసులను, ఎగుమతి దిగుమతి వ్యాపారానికి సంబంధించిన మోసగింపు ఫోర్జరీలకు సంబంధించిన 24 కేసులను పెట్టింది.

దివాన్ దేవిడి వద్ద

గొప్ప వేలం

4-10-1959 ఆదివారము

ఉదయం 10-0 గం॥ లకు

పెద్దమొత్తములోగల రంగూన్ టేక్ వుడ్ దూలములు, రాష్ట్రాలు తలుపులు, కిటికీలు, జింక్ షీట్లు పెద్దసైజులలోగల ఐరన్ కమ్ముల గర్డర్లు, మంగళూరు కవేలీలు మరియు ఇతర వేలాది నిర్మాణపు వస్తువులు మరియు ఫర్నిచర్, కార్పొరి. అలంకరణ వస్తువులు, డ్యూరీలు, పంఖాలు, సైకిళ్ళు మిలిటరీలో వుపయోగించబడిన ఫర్నిచర్.

3-10 1959 న తనిఖీ.

జె. మూసా & సన్స్

గవర్నమెంట్ & పబ్లిక్ అక్షనీర్స్

ఫోన్ నెం. 5111.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 35280

1959 అక్టోబర్ 2

శుక్ర వారము

గాంధీ జయంతి

పూజ్య జాతిపిత మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ మహాత్ముల జన్మదినోత్సవము యీ రోజు. ఆ సేతు హిమాచల పర్యంతమైన భారతదేశములో ప్రతిపట్టణమున, ప్రతిగ్రామమున అసంఖ్యాక ప్రజలచేత యీ ఉత్సవము వైభవోపేతముగా జరుపబడుచున్నది. ఈనాటినుండి ఒకవారము రోజులు గాంధీ జయంత్యుత్సవ కార్యక్రమాలు నిర్వహింపబడును. ఇది యంతయు ఆ మహాత్మునిపట్ల భారతజాతికిగల భక్తి గౌరవాలకునిదర్శనము. ఆమహనీయుని సంస్మరణ భారతజాతి కొక వెలుగుబాట.

కేవలము ఉపన్యాసాలచేత, ప్రచారముచేత, ఆ మహనీయుని ఆత్మకు సంతృప్తి కలుగజాలదు. తన జీవితాంతమువరకు మహాత్ముడు నిర్మాణాత్మక కార్యక్రమానికి ప్రత్యేక ప్రాధాన్యము నిచ్చియున్నాడు. ఖద్దరు, హరిజనోద్ధరణ, విద్యా ప్రచారము మొదలైన కార్యక్రమాలు చిత్తశుద్ధితో అమలుచేసి, దేశాభ్యుదయమునకు కృషి జరిపినప్పుడే యీ ఉత్సవాలు సార్థకము కాగలవు. ఈనాడు మన దేశములోని పరిస్థితులు గమనించినప్పుడు, నిర్మాణాత్మక కార్యక్రమాలకు ప్రాముఖ్యత తగ్గిన దేమోయను సందేహము కలుగుచున్నది ఏవో కొన్ని ముఖ్య సందర్భాలయందు ప్రచారముతో కూడుకొనిన కార్యక్రమము కొంత జరుగుచున్నప్పటికిని, నిజానికి జరుగవలసిన కృషి మాత్రము సంతృప్తికరముగా లేదేమోయను సంశయముకలుగుచున్నది. రాజకీయపక్షాలకు ఎన్నికల గొడవలతోనే చాలకాలము వ్యయమగుచున్నది. సంస్థల యెన్నికలు, స్థానిక పరిపాలనా సంఘాల యెన్నికలు, శాసన సభల యెన్నికలు. సహకార సంఘాలయెన్నికలు, ఉపయెన్నికలు మొదలైనకోలాహాలములో జరుగుచున్న కాలవ్యయము, ధనవ్యయము అపారముగా నండి జీవితము కృత్రిమముగా మారిపోయిన వాతావరణము గోచరించుచున్నది. ఎక్కడ జూచినప్పటికిని యీ కోలాహలమే ప్రధానముగా వ్యక్తమగుచున్నది. జీవితములోని ప్రతిరంగము పరోక్షముగనో, ప్రత్యక్షముగనో రాజకీయాలతో ముడిపెట్టబడుచున్నది. గాంధీ జయంత్యుత్సవ సందర్భమున యీ పరిస్థితిని పరిశీలించుకొనిసన్మార్గమునుసరించుటకు సాధనాలన్వేషణ జరుగవలసియుండును.

గాంధీజీ తన జీవితములో నైతికవిలువలకుఅత్యంత ప్రాధాన్యము నిచ్చియున్నారు. గాంధీజీ లక్ష్యశుద్ధితో సమానముగా సాధనశుద్ధికి ప్రాధాన్యము నిచ్చియున్నారు. గమ్యస్థానము మంచిది కావలసి యుండును. దానితోపాటు ఆ గమ్యస్థానమును చేరవలసిన మార్గము కూడ మంచిది కావలసియుండునని గాంధీజీ ప్రబోధించుటయేగాక సర్వదా తన జీవితములో యీ ఉత్తమాదర్శమును అమలు గావించి యున్నారు. ఈ నాడు మన జాతిలో నైతిక విలువలకు ప్రాధాన్యము సడలిపోవుచున్నదను అనుమానము కలుగుటకు కావలసిన నిదర్శనాలు కనుపించుచున్నవి. జాతీయ శీలముయొక్క లోపమును తెలియజేయు ఉదాహరణలు మన యెదుట నున్నవి. అందుచేత ఆమహాత్ముని సంస్మరించుకొని యీ పవిత్ర సందర్భమున నైతిక విలువలను అనుసరణముగా జాతీయ జీవనమున రూపొందించుటను గూర్చి ఆచరణాత్మకమైన ఆలోచనలు చేయవలసియుండును.

తన తప్పును దిద్దుకొనుటకు గాంధీజీ యెన్నడు వెనుకాడలేదు. ఆత్మశోధనమునకు హృదయ పరివర్తనమునకు గాంధీజీ యిచ్చిన ప్రాముఖ్యత మిక్కిలి గొప్పది. స్వల్పమైన పొరపాటులను గావించినప్పుడు కూడ వానినిగూర్చి ప్రజలకు తెలిపి, తాను హిమాలయ పర్వతమంత గొప్ప తప్పిదము గావించివానని ప్రకటించి తన మార్గమును గాంధీజీ మార్చుకొనిన నిదర్శనాలు ఆయన జీవితమున మనకు కనుపించుచున్నవి. రహస్యమనునది ఆయనజీవితమునలేదు. సత్యము, అహింస అను రెండు ఉత్తమ ఆదర్శములకు తన యావజ్జీవితమును అంకితము గావించిన మహాప్రవక్త గాంధీమహాత్ముడు. ఆ సంయమీంద్రుని సంస్మరణ మనకు సన్మార్గమును చూపించుటకు ఉపయుక్తము కావలసియుండును.

—....

26,550 మందిపై ఢిల్లీలో సైకిలుస్వారీ కేసులు

న్యూఢిల్లీ, అక్టో 1

విద్యుత్ దీపాలు పాటించకుండా సైకిళ్లు తొక్కినందుకు ఈ ఏడాది జూలై, ఆగస్టు నెలలలో ఢిల్లీలో 26,550 మందిపై కేసు పెట్టారు. వారిలో 25,265 మంది కోర్టుకు హాజరవుతామని సెక్యూరిటీలు కట్టారు. కాని 9,1170 మంది మెజిస్ట్రేటు ముందు హాజరుకానందున తాము చెల్లించిన డిపాజిటులను పోగొట్టుకున్నారు.

సమీక్షాకాలంలో కోర్టువారు విధించిన జరిమానాలయితేనేం, కోర్టుకు హాజరుకాకపోవడంవల్ల దక్కిన డిపాజిటు సొమ్ము అయితేనేం మొత్తం రు- 1,27,290 లు వసూలయింది.

ప్రజాస్వామిక వికేంద్రీకరణ ఎందుకు?

అధికార వికేంద్రీకరణ, ప్రజాస్వామిక పద్ధతులలో పరిపాలనా నిర్వహణలకు రాజస్థాన్ రూపొందించిన పథకం నేడు రాజస్థాన్ రాష్ట్రమంతటా 95 బ్లాకులు ప్రారంభం కావడంతో 1952 అక్టోబరు 2వ తేదీన సహజ వికాస కార్యక్రమం తలపెట్టిన విధానం ఆ తర్వాత 1957 లో బల్వంతరాయ్ సంఘం సమాజ వికాస వ్యవహారాలను గురించి శయారు చేసిన నివేదిక ఫలితంగా తీవ్రతరం చేయబడిన కృషి పరాకాష్ఠనందుకున్నాయన్న మాట.

శ్రీయోరాజ్య స్థాపన భారతజాతి లక్ష్యంగా నిర్ణయించడం ప్రజల కాంక్షలు పెరుగుతూనే వుంటాయనీ, శాంతి భద్రతలు కాపాడ్డం రేశంలో అధికార నిర్వహణ కేంద్ర, రాష్ట్ర స్థాయిలలో జరగడమే న్యాయశాస్త్ర సమ్మతమైనా, ప్రజాస్వామిక వ్యవస్థ యింకా లోతుకుపోయి అతి తక్కువ స్థాయికికూడా విస్తరించాలంటే అది సరిపోదని రాజ్యాంగ నిర్దేశకులు గుర్తించారనడానికి నిదర్శనం.

గ్రామ పంచాయతీలను పునర్వ్యవస్థీకరించి స్థానిక స్వయం పరిపాలనా వ్యవస్థ యూనిట్లుగా అవి పనిచేయడానికి అవసరమైన అధికారాలను బాధ్యతలను పంచాయతీలకు అప్పగించాలని రాజ్యాంగం 40వ ఆర్టికల్ లో ఒక నిర్దుష్టమైన ఆదేశ సూత్రం వున్నది.

పంచవర్ష ప్రణాళికలు

1951లో ప్రారంభమైన తొలి పంచవర్ష ప్రణాళికలో కూడ గ్రామపురోభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ సంస్థగా పంచాయతీని గుర్తించి గ్రామాలలో ఉత్పత్తి కలపాలు, భూములు, సాధన సంపత్తుల అభివృద్ధి కలాపాలు పంచాయతీలకు అప్పగించడానికిగాను చట్టం చేయవల్సిందిగా సిఫారసు చేయడంకూడ జరిగింది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక పంచాయతీల ప్రాముఖ్యాన్ని పునరుద్ఘాటించి, గ్రామాలలో ఉత్పత్తి కార్యక్రమాలను రూపొందించడం, బడ్జెటులను తయారు చేయడం గ్రామాలకు ప్రభుత్వంచేసే సహాయాన్ని వినియోగించడం, సమాజ వికాస కృషికి స్వచ్ఛందంగా పనిచేసే సిబ్బందిని సమకూర్చడం మొదలైనవన్నింటినీ పంచాయతీలకు అప్పగించారు.

తొలి పంచవర్ష ప్రణాళికలో [illegible] ప్రజల ఆర్థిక, సాంఘిక జీవన రంగాలలో స్వయం సహాయ ప్రాతిపదికపై ఉమ్మడి కృషితో సర్వతోముఖాభ్యుదయాన్ని సాధించడానికి తలపెట్టారు.

ప్రజాసంస్థలే సమాజ వికాస కార్యక్రమ నిర్వహణకు ప్రధాన సాధనాలని ఈ కార్యక్రమం అంగీకరించింది. ఆ కార్యక్రమ నిర్వహణకు స్వయం సహాయం, ఆత్మవిశ్వాసాల ప్రాతిపదికపై స్థానిక అంగబలాన్ని, సాధన సంపత్తినీ అట్టి సంస్థలే సమీకరించగలవు.

పంచాయతీల సంఖ్యను సత్వరంగా పెంచుతున్నారు. తొలి పంచవర్ష ప్రణాళికను ప్రారంభించినప్పటినుంచీ 81,370 కొత్త పంచాయతీలను నెలకొల్పారు. వాటితో దేశంలోని పంచాయతీలు మొత్తం సంఖ్య 1958 మార్చి 31వ తేదీనాటికి 1,64,358 కు పెరిగింది. అయితే ఈ పంచాయతీలలో నూటికి 60 వంతులు మించి సమర్థంగా వ్యవహరించడం లేదనీ, అభివృద్ధి కార్యక్రమాలలో సరిగా పాల్గొనడం లేదని అంగీకరించారు, అజ్ఞానమీ భారం ఎక్కువ కావడం, అతి తక్కువ అధికారాలూ, అతి స్వల్ప సాధన సంపత్తి పంచాయతీలు సమర్థంగా పనిచేయక పోవడానికి ముఖ్యకారణాలుగా భావించబడుతున్నది.

సమాజ వికాస కార్యక్రమం

1952లో అమలు జరిపిన సమాజ వికాస కార్యక్రమం అద్భుత విజయాలను సాధించింది. ఆ కార్యక్రమానికి ప్రజాదరణ విపరీతంగా లభించడంతో ఆ కార్యక్రమాన్ని సత్వరమే విస్తరింపచేయవల్సి వచ్చింది. ఈనాడు ఆ కార్యక్రమం గ్రామీణ భారతదేశంలో మూడింట రెండు వంతుల ప్రాంతానికి విస్తరించింది.

ఈ కార్యక్రమ పురోభివృద్ధి విషయంలో పాలక సంస్థ తడవతడవకూ జరిపే సమీక్షలనుబట్టి పరస్పర సహాయానికి ప్రజలు ముందుకు వస్తున్నారు. కార్యక్రమాన్ని చొరవ చేయడంలో మొత్తంమీద పాలక సంస్థపైనే వుంటోందని తేలింది. కార్యక్రమం మొదటిదశలో పనులు త్వరగా జరగడానికి ప్రభుత్వశాఖకు యిచ్చిన విస్తృతాధికారాల పర్యవసానంగా ప్రజల, అనధికార సంస్థలూ సహాయంతోసంప్రభుత్వశాఖమీద ఆధారపడవల్సిన పరిస్థితి ఏర్పడింది

సమాజవికాస కార్యక్రమం ప్రజల కార్యక్రమంగా వుండాలంటే ప్రజలు ప్రణాళికలను రచించడమేగాకవాటిని నిర్వహించి అందులో ప్రధానపాత్రను వహించడం వాంఛనీయమే కాకుండా అత్యవసరంకూడా. ప్రజలు దీనిబాధ్యతలను స్వీకరించి హృదయపూర్వకంగా కృషిచేయకపోతే అభివృద్ధి వేగంగా సాధించలేక పోవడమేగాక, సాధించిన దాన్ని నిలబెట్టుకోలేక పోవడం కూడ జరుగుతుంది. ప్రాజాస్వామిక వ్యవస్థను విస్తరించవేసి, ప్రజల బాధ్యతలను వారికి తెలియ చెప్పాలంటే ప్రజలు, ప్రజాసంస్థలు ముందుకు రావడం ఎంతో అవసరం.

పరిశీలక బృందం

ప్రణాళికా ప్రాజెక్టుల సంఘంచే 1957లో నెలకొల్పిన శ్రీ బల్వంతరాయ్ మెహతా సంఘం పరిస్థితినంతనూ పూర్తిగా సమీక్షించి అధికారాలు క్రింది స్థాయిలోకూడా వుండాలనీ, పరిపాలనను వికేంద్రీకరించాలనీ, అభివృద్ధి కార్యక్రమాల రచన, నిర్వహణలు స్థానిక ప్రజాప్రతినిధులచే నిర్వహించబడాలనీ, గ్రామస్థాయిలో పంచాయతీ, బ్లాకు స్థాయిలో పంచాయతీసమితి, జిల్లాస్థాయిలో జిల్లాపరిషత్తు వుండాలని సూచించింది. ప్రభుత్వం సలహాలు, అజ్ఞాయిషీ, ఉన్నత స్థాయి ప్రణాళికల రచనలనుమాత్రం నిర్వహించి కొన్ని అధికారాలను, బాధ్యతలను ఆ సంస్థలకు అప్పగించాలని ఆ సంఘం సూచించింది.

జిల్లాలోని ప్రజాప్రతినిధులకు అభివృద్ధి కృషి బాధ్యతలను అప్పగించాలన్నదానిని జాతీయాభివృద్ధి మండలి స్థాయీసంఘం మాత్రం పాయంగా ఆమోదించింది. స్థానిక పరిస్థితులు, స్థానిక అవసరాలనుబట్టి ఈ అధికార వికేంద్రీకరణ కలాపం ఏ మేరకు వుండాలో ఆయారాష్ట్రాలే నిర్ణయించుకోవాలని ఆసంఘం సూచించింది.

[illegible] ఆమోదం

జాతీయాభివృద్ధి మండలి ఆమోదం పొందిన ఈ పరిశీలక బృందం సిఫార్సులను దేశంలోని అన్నివర్గాల ప్రజలూ అంగీకరించారు. దేశంలోని అనేక రాష్ట్రప్రభుత్వాలు ఈ సిఫార్సులను అమలు జరిపాయి; జరుపుతున్నాయి అయితే ప్రతి రాష్ట్రం స్థానిక పరిస్థితులు, అవసరాలనుబట్టి వీటిని అమలు జరుపుతున్నది.

ఉత్తరప్రదేశ్, బొంబాయి రాష్ట్రప్రభుత్వాలు బ్లాకుఅభివృద్ధి సంఘాన్ని సలహా సంఘంగావుంచి జిల్లాస్థాయిలో మాత్రమే అధికార వికేంద్రీకరణ పద్ధతాన్ని అమలు జరపాలనుకుంటోంది. ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూరు రాష్ట్రాలు గ్రామ, బ్లాకు లేక తాలూకా, జిల్లాస్థాయిల మూడింటిలో నూ అమలు జరపడానికి కృషిచేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో శాసన నిర్మాణ రీతులు

వివిధ రాష్ట్రాలలో పరిపాలనను వికేంద్రీకరించి ప్రజాస్వామ్య సూత్రబద్ధం చెయ్యడానికి అనేక శాసనాలు జరుగుతున్నాయి. ఈశాసన నిర్మాణం తీరు తెన్నులు రాష్ట్రం రాష్ట్రానికి భేదిస్తున్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి ఇలా ఉంది: గ్రామాలలో పంచాయతీలు, బ్లాక్ స్థాయిలో పంచాయతీ సమితులు, జిల్లాస్థాయిలో జిల్లా పరిషత్తులు ఏర్పాటుచేసి, ప్రజాస్వామిక వికేంద్రీకరణను త్రివిధ స్థాయిలో అమలు జరపడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించింది పూర్వ విస్తరణ దశలో ఉన్న బ్లాకులలోతప్ప తక్కిన అన్ని బ్లాకులకు చట్టబద్ధమైన పంచాయతీ సమితులు ఏర్పాటు చేస్తారు. అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణతోపాటు బ్లాక్ పరిపాలన అంతా పంచాయతీ సమితికి అప్పగించ బడుతుంది రాష్ట్రంలోని 20 జిల్లాలలో ప్రతి ఒక్కదానికీ ఒక జిల్లా పరిషత్తును ఏర్పాటు చేస్తారు. జిల్లాలోని అన్నిబ్లాకులకోసం తయారు చేసిన ప్రణాళికలను పరిషత్తు సమాహారపరచి, సమితుల కార్యకలాపాలను సమన్వయ పరుస్తుంది. పంచాయతీ సమితులు లేనిబ్లాకులలో అది పంచాయతీ సమితిగా వ్యవహరిస్తుంది. అభివృద్ధి కార్యకలాపాలకు సంబంధించిన విషయాలలో ప్రభుత్వానికిసలహా యిస్తుంది. ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సమితులు, జిల్లాపరిషత్తు బిల్లును రాష్ట్రశాసనసభ 1959 ఆగస్టులో ఆమోదించింది. 1959 నవంబరు 1 తర్వాత పంచాయతీ సమితులను జిల్లాపరిషత్తులను ఏర్పాటుచేసి, జిల్లా బోర్డులను ఆ వెంటనే రద్దు చేయాలని రాష్ట్రప్రభుత్వం సంకల్పించింది.

తనపుట్టినరోజు పండగజ్ఞాపకం రాకుండా నెహ్రూ ప్రయత్నం

శంకర్స్ బాలల పోటీ బహుమతి ప్రదానోత్సవంలో 'రహస్యం' బట్టబయలు

న్యూఢిల్లీ, అక్టో 1

"ఒక దేశం మరో దేశంతో పోరాటం సలుపడమే మూర్ఖత. అందునా ఒకే దేశంలోని ప్రజలు తమలో తాము పోట్లాడ కోడం మరింత మూర్ఖత" అని శంకర్స్ అంతర్జాతీయ బాలల చిత్ర రచనా పోటీ (1958) బహుమతి ప్రదానోత్సవంలో ప్రధాని శ్రీ నెహ్రూ నిన్న అన్నారు-

ఈ పోట్లాటలు యుద్ధాల విషయంలో అన్ని దేశాల్లో పిల్లలూకలిసి పెద్దవాళ్ళకు కర్తవ్యం బోధించాలి అని నెహ్రూ పేర్కొన్నారు-

విదేశీ పిల్లలకు వచ్చిన బహుమతులను వారి తరపున ఆయా దేశాల రాయబార ప్రతినిధులు స్వీకరించారు. 65 దేశాలనుండి పిల్లలు 60 వేల ఎంట్రీలను పంపారు. ఉత్తమ చిత్రలేఖనానికి ప్రథమ బహుమతి రాష్ట్రపతి బంగారు పతకం అవినాష్ కానదే (7 సం॥)కు లభించింది. ఇంగ్లీషులో ఉత్తమ సాహిత్య వ్యాసం హ్రాసి నందుకు ఉపరాష్ట్రపతి బంగారు పతకాన్ని డి. శ్యామల (10 సం॥) పొందింది: ప్రధాని శ్రీ నెహ్రూ విరాళంగా ప్రకటించిన బహుమతితోపాటు దేశ విదేశాల్లోని పిల్లలకు 329 బహుమతులు ఇవ్వబడ్డాయి-

ఈ బహుమతి ప్రదానోత్సవ పథకు సుధీర్ కపూర్ (12 సం॥) అను పిల్లవాడు అధ్యక్షత వహించాడు. మేరియన్ కాలీ స్వాగతోపన్యాసమివ్వగా డి. శ్యామల ధన్యవాదాలు తెలిపింది. చివరకు అధ్యక్షుడు సుధీర్ కపూర్ ఒక రాజస్థానీ ఆటబొమ్మను ప్రధానికి బహూకరించాడు-

చిన్నప్పుడు తాను

ప్రధాని నెహ్రూ పిల్లలమధ్య అత్యుత్సాహంగాగడిపి తను చిన్నప్పుడు చదువుకొనే రోజులనాటి విశేషాలు కొన్ని ఇలా చెప్పారు:

"చదువుకొనే రోజుల్లో వాళ్ళు ఎక్కువ బహుమతులు వచ్చేవికావు. ఒకటి రెండుసార్లు మాత్రం రెండు మూడు పుస్తకాలు బహుమతులుగా లభించాయనుకుంటాను. ఒక పరుగులో మాత్రం రెండో బహుమతి వచ్చుకున్నట్లు జ్ఞాపకం. ఈ వాడు ప్రపంచ బాలలంతా యిలాంటి పోటీల్లో పాల్గొంటున్నారు. బాగుంది. మా రోజుల్లో యీ అవకాశాలులేవు. అయినా ఆ రోజు పిల్లలకన్న యీ నాటి పిల్లలు చాల బుద్ధి కుశలురుగా ఉంటున్నారు-

నా జన్మదినోత్సవ రహస్యం

నవంబరు 14 వస్తున్నది నాకు అప్పటికి 70 సంవత్సరాలు వస్తాయి. కాని ఎవరైనా నా వయస్సు నాకు జ్ఞాపకం చెయ్యడం నా కిష్టముండదు కాని ఎలా యీవయస్సును దాచడం? ప్రతివారికీ తెలిసిన వయస్సే. కాని ఒక రహస్యం చెబుతాను. మీరెవ్వరికీ చెప్పకూడదు. కొన్నాళ్ళకు నా జన్మదినం వస్తుంది. ఎంతదూరంపోదామనుకున్నా అదినన్ను వెన్నాడి రాకతప్పదు. అందుకని ఆ రోజున ఎవ్వరికీ చెప్పకుండా ఎక్కడికైనా వెళ్ళిపోతాను. ఆరోజున ప్రశాంతంగా నా జన్మదినోత్సవమన్నమాట జాపకం రాకుండా గడిపేస్తాను ఇది రహస్యం, మీకు చెప్పేశాను."

వరదలో ప్రసవం! వరదకే బిడ్డ అర్పణం!!

సూరత్, అక్టో 1

భాట్పూర్ అను గ్రామానికి చెందిన శాంతి అను 27 సంవత్సరాల గర్భవతి తాను వరదనీటనే ప్రసవించి పుట్టిన బిడ్డ వరదలో కొట్టుకు పోతుంటే ఏమీ చేయజాలక దుఃఖించిన ఒక ఉదంతం నేడు తెలియవచ్చింది-

తపతీ నది వరదల్లో ఆమె, చంకన 4 సంవత్సరాల పిల్లవాడితో ఒక ఇంటికప్పు ఎక్కి కూర్చున్నారు. వరద నీరు పెరిగి ఆమె తనవాళ్లేళ్ళ పిల్లవాడితో ఒక తాటిచెట్టును ఆధారంగా పట్టుకుంది. ఆమె కళ్ళముందే 12 సంవత్సరాల కుమారుడు, 15 సంవత్సరాల సోదరుడు, తండ్రి వరదలో కొట్టుకుపోయారు. ఈ దుఃఖంతో ప్రసవం వచ్చింది ఆ వరదనీటిలోనే ప్రసవించిన ఆమెబిడ్డ ఆ వరదతోనే కొట్టుకుపోయాడు!

విమానం ప్రేలి 35 గురి మృతి

వాకో (టెక్సాస్), అక్టో 1

మొన్న రాత్రి ఒక విమానం ఆకాశంలోనే ప్రేలిపోయి ఇక్కడికి 68 మైళ్ళ దూరాన ఒక పొలంలో కూలిపోయిన ప్రమాద మందు 35 గురు వ్యక్తులు చనిపోయారు; వీరిలో 7 గురు వైమానికులు కూడా ఉన్నారు.

ఇండియా- పాకిస్తాన్ల మధ్య ఆర్థిక, సరిహద్దు వ్యవహారాల చర్చలు

న్యూఢిల్లీ, అక్టో 1

ఇండియా, పాకిస్తాన్ ఆర్థిక సమాలోచనలు అధికార స్థాయిలో అక్టోబరు 15న కరాచీలో జరుగుతాయని తెలుస్తున్నది ఇటీవల ఢిల్లీలో జరిగిన ఇండియా, పాకిస్తాన్ ఆర్థిక మంత్రులు సమావేశం ప్రకారం ఈవిషయం నిర్ణయించబడింది-

తూర్పు సరిహద్దు వ్యవహారాలను గురించికూడా ఉభయదేశాల మధ్య మంత్రుల స్థాయిలో ఢిల్లీలో యీనెలలోనే చర్చలుజరుగుతాయి- నెహ్రూ-అయూబ్‌ఖాన్‌లు ఇటీవల సమావేశమైనప్పుడు జరిగిన సమాలోచనల ద్వారా యీ విషయం నిర్ణయించబడింది. జనరల్ షేక్ పాకిస్తాన్ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహిస్తాడు. విస్తృత సమావేశం పిల్లాగులో జరిగేది, ఢాకాలో జరిగేది ఇంకా తేలలేదు-

బర్మా వాణిజ్య మంత్రి ప్రకటన

కలకత్తా, సెప్టెం 30

బర్మా వాణిజ్య అభివృద్ధి మంత్రి యుథిహాన్ ఇక్కడ డమ్‌డమ్ విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ బర్మాబియ్యంసరఫరాకై ఉభయ దేశాలమధ్య మరో ఐదు సంవత్సరాల ఒప్పందం కుదిరే అవకాశం ఉన్నదన్నారు- ఇప్పటి ఒప్పందం గడువు ముగిసేలోగా ఈ కొత్త ఒప్పందం చేసుకొనబడే సూచనలు కాన్పిస్తున్నాయి- బర్మా భారత ఆహార క్లిష్టతను సడలించడంలో సంపూర్తిగా తోడ్పడగలదన్నారు-

పదిమంది సభ్యులుగల బర్మా పార్టీ విదివర్గంలోని ఏడుగురు సభ్యులు ఢిల్లీలానే ఉండిపోయారు- వీరు భారత నిధిం నుండి బర్మా ఏయే పరుకుల లోమతి చేసుకొనాలి అనే విషయమై దేశరక్షించగలరు-

— ...

ఒరిస్సా శాసనసభ

భువనేశ్వర్, సెప్టెం 30

ఆగస్టు 24వ తేదీన ప్రారంభమైన ఒరిస్సా శాసనసభ వర్షాకాల సమావేశం నిన్నటితో సమాప్తమైనది.



పిఠాపురంలో గాంధీ జయంతి ఉత్సవాలు

పిఠాపురం, అక్టోబరు 1

దేశమంతటితో బాటు తూర్పు గోదావరిజిల్లా పిఠాపురంలో కూడ రేపు గాంధీజయంతి ఉత్సవాలు వైభవోపేతంగా జరపబడుతాయి.

పిఠాపురం మైనర్స్ యూనియన్ 1949లో రాజాగారి కోటముందు మహాత్మాగాంధీ, కస్తూరిబాయిగారల విగ్రహాలను నెలకొల్పి అప్పటినుండి ప్రతి ఏటా గాంధీజయంతి ఉత్సవాలను జరుపుకొంటున్నారు. తాలూకా ప్రజల సహాయ సహకారములతో 200 మంది మైనర్సు యూనియన్ సభ్యులూ రేపటిమండి అక్టోబరు 6వ తేదీవరకూ యీ ఉత్సవాలను నిర్వహించడానికి పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు.

ఈఐదు రోజులలో చక్కని నాటకాలు, బుర్రకథలు, హరికథలు, గానకచ్చేరీలు ఏర్పాటు చేయబడుతున్నవి.

ఆవు పేంటనుండి ఎరువు తయారుచేసే యంత్రం స్థాపన

కరీంనగర్, అక్టోబరు 1

ప్రస్తుతం చాల గ్రామాలలో వ్యర్థమవుతున్న ఆవుపేంటనుండి ఎరువుల్ని తయారుచేసే కౌడంగ్ గ్యాస్ యంత్రాన్ని వ్యవసాయ పరిశోధన భారతీయ కౌన్సిల్ యాపాందించినది.

కరీంనగరం బి. డి. ఓ. శ్రీ శ్రీనివాస్ యీ విషయమై శ్రద్ధ తీసుకొని ఒక యంత్రాగారాన్ని నెలకొల్పారు. ఈ యంత్రం వెలుతురు, వేడిమిని సృష్టించడంలో చాల ఉపయోగకరంగా ఉంటుంది.

సమీప గ్రామాలలోని చాలమంది ప్రజలు వచ్చి యీ ప్రదర్శనను తిలకిస్తున్నారు.

తెలంగాణా ఏజన్సీ ప్రాంతాల బ్లాకులు

ప్లానింగ్, అభివృద్ధి కమిటీలు త్వరలో పునర్నిర్మించ బడుతాయని ప్రకటన

447 బ్లాకులుగా మొత్తం రాష్ట్రం పునర్వ్యవస్థీకరణ

హైదరాబాద్, అక్టో 1

తెలంగాణాలోని ఏజన్సీ బ్లాకులలో పనిచేస్తున్న ప్లానింగ్ అభివృద్ధి కమిటీలను త్వరలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పునర్నిర్మిస్తుంది. ఇలాంటి కమిటీలు 19 ఉన్నవి. ఈ బ్లాకులలోని అన్ని పంచాయతీల అధ్యక్షులూ ప్లానింగ్ అభివృద్ధి కమిటీలలో సభ్యులయ్యేటట్లు చేయడానికిగాను కమిటీలు పునర్నిర్మించ బడుతున్నవి.

ఒక అధికార ప్రతినిధి నేడీ విషయాన్ని విలేఖరులకు వెల్లడి చేస్తూ ఏజన్సీ ప్రాంతాలలోని పంచాయతీ అధ్యక్షులు అభివృద్ధి కార్యకలాపాలలో ఎక్కువగా పాల్గొనేట్లు చేయడానికే యిది ఉద్దేశించ బడిందన్నారు. జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితుల నిర్మాణంద్వారా అధికార వికేంద్రీకరణకు ఉద్దేశించ బడుతుండటం వలన

నేటిరాత్రి నేటిరాత్రి

ప్రఖ్యాత దర్శకనిర్మాత వి. శాంతారామ్ సమర్పించు

రాజ్‌కమల్ కళామందిర్ వారి పూర్తి పంచరంగుల చిత్రము:

నవ్ రంగ్

సంగీతం: సి. రామచంద్ర.

నటీనటులు: అంజాలరాణి "సంధ్య", మహిపాల్, ఆగ, ఉల్లాస్, వందన మరియు రామచంద్ర అను ఏగ, మోతి అను నాట్యము నేర్చిన గురువు.

ప్రభాత్ హైదరాబాద్. ప్యారడైజ్ సికింద్రాబాద్.

శుక్ర, శని, ఆది 4 ఆటలు: ఉ॥ 11-30, మ॥ 3-00, సా॥ 6-15, 9-30 రు: 2 50; 2-00 తరగతులకు అడ్వాన్సుబుకింగ్.
స్త్రీలకు ప్రత్యేక స్థలము లేదు; ఫ్రీ ప్యాసులు లెల్లనేరవు.

[Nima] అలంకార్ చిత్ర ప్రయివేట్ లిమిటెడ్ వారివిడుదల.

4వ సంయుక్త వారము

లలిత్ కళా మందిర్ వారి

"జాల్ సాజ్"

తా॥ కిషోర్‌కుమార్, మాలాసిన్హా, ప్రాణ్, నజీర్ హుసేన్, అచల, పారో, హెలన్, కమల్ సోదరి.

సంగీతం; ఎస్. దత్తా.

లిబర్టి హైదరాబాదు, మిన్వర్వా సికింద్రాబాదు.

నేడు 3 ఆటలు: 3-15, 6-15, 9-30 గం॥
మరియు ప్రభాత్ టాకీస్ - నిజామాబాద్.

(Nima) —అమర్ పిక్చర్స్ రిలీజ్.

పురజనుల కోరికపై నేడు 2-30 నుండి పునః ప్రారంభం



కృష్ణపరమాత్ముని లీలలు చూచుటకు సదవకాశము తప్పక చూడండి.

రాజ్యం పిక్చర్స్

కృష్ణలీలలు

తా: రంగారావు, రేలంగి, గుమ్మడి లక్ష్మీరాజ్యం-

రాజేశ్వర్ - సికింద్రాబాద్.

ఆటలు: 2-30, 6-00, 9-30 గంటలకు.

నవయుగ రిలీజ్.

ఇంపైన 4వ సంయుక్త వారము

అనుపమచిత్రి వారి

* సంతాన్ *

తా॥ రాజేంద్రకుమార్, నాజిర్ హుస్సేన్, శ్యామికరం, చోద్యమైన లేబిఅశ్విని, డేవిడ్, నూతన నటుడు రీటారాయ్.

దర్శకత్వం: జ్యోతిస్వరూప్. సంగీతం: దత్తారామ్. కథ: ముఖరంశర్మ

జమ్‌ఖుద్ మహల్ హైదరాబాద్ చిత్రి సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

కవితా పిక్చర్స్ రిలీజ్. [Trupix]

నగర వార్తలు

కాళిదాసనాటకప్రదర్శనము

సౌత్ ఇండియన్ కల్చరల్ అసోసియేషను యాజమాన్యమున ప్రదర్శనాట్య కళా పరిషత్తువారు, 27 వ తేదీ సాయంత్రము ఆంధ్ర యువతీ మండలి హాలులో మహాకవి కాళిదాస నాటకము ప్రదర్శించినారు. కాళుడుగా నటించిన శ్రీ జి వి స్వామి హాస్యము. విద్యాధరిగా నటించిన కుమారి విజయ అభినయము ప్రేక్షకులనెక్కువ ఆకర్షించినది. శ్రీతిరుమల కేషాచారి, శ్రీ యడవల్లి సత్యనారాయణ, శ్రీ శ్రీపతిరావు, శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రి, శ్రీ రాజేశ్వర రావు నిర్వహించుకూడా నాటకమున పాల్గొని విజయవంతం కావించిరి.

.....

గాంధీ జయంతి సందర్భంగా నేటి ఉదయం 9 గంటలకు సికింద్రాబాద్ బూరుగుమహాదేవ్ హాలులో డా॥ గిడుగు సీతాపతి అధ్యక్షతన గోష్ఠి జరుగుతుంది- శ్రీ కొవ్విడి లింగరాజు, స్వామి రామానందతీర్థ, గోరాశాస్త్రి ప్రభృతులు ప్రసంగిస్తారు-

వాణిజ్యవ్యాపారాలు

మెసర్స్ కల్వమార్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్ ఉస్మాన్‌గంజ్ హైదరాబాద్ ఫోన్ నం. 4412.

హైదరాబాద్, అక్టో 1

పట్లా ఒక్కంటికి 120 శేర్లు

దొడ్డు తియ్యం	63-0-0 64-0-0
వెంబర్లి కొ॥	64-0-0 67-0-0
పాంబర్లు పా॥	72-0-0 75-0-0
కొత్తపాంబర్లు	70-0-0 74-0-0
మాకులు	38-0-0 50-0-0
వరంగల్ పాం॥పా॥	78-0-0 77-0-0
కందులు పెద్దవికొ॥	60-0-0 63-0-0
కందులు చిన్నవికొ॥	50-0-0 53-0-0
మినుములు	47-8-0 53-0-0
సెనగలు	43-0-0 44-0-0
బెల్లం	75-0-0 88-0-0
పెనళ్ళు కొ॥	46-0-0 51-0-0
తెల్లజొన్నలు	51-0-0 53-8-0
పచ్చజొన్నలు	
బిరపకాయలు	240-0-0 300-0-0
పసుపు	
ఉల్లిగడ్డ కొ॥	20-0-0 39-0-0
చింతపండు కొ॥	140-0-0 190-0-0
నల్ల వులవలు	
తెల్ల నువ్వులు	80-0-0 99-0-0
బోధన్ చక్కెర[సంచికి]	
పెద్ద కందిపప్పు	85-0-0 90-0-0
చిన్న కందిపప్పు	75-0-0 80-0-0
సెనగపప్పు	76-0-0 78-0-0
పెసరపప్పు	71-0-0 74-0-0
మిరుపపప్పు	71-0-0 73-0-0
ఆముదాలు	
లంకపిండి	59-0-0 63-0-0
ఇలాతిశాయచి॥	
యెర్ర నువ్వులు	
యెర్రబొబ్బర్లు	
12 శేర్ల మణుగు	
అల్లం	9-0-0 10-0-0
యెల్లిగడ్డ	10-0-0 11-4-0
పల్కునూనె	17-12-0 17-14-0

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించినాము. గిట్టిన సరుకులుపంపవచ్చును. తెప్పించుకోవచ్చు.

ఇటీవల మేడ్చల్‌లో ప్రభుత్వ బేసిక్ శిక్షా పాఠశాలా నూతన భవనములకు పబ్లిక్ వర్క్స్ శాఖామంత్రి శ్రీ కె. వి. నరసింగరావు ప్రారంభోత్సవము చేసిన చిత్రము- శ్రీ నరసింగరావు ప్రక్కన విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ యస్. రాంలాల్, సమితి బ్లాక్ అధ్యక్షులు శ్రీ యస్. వెంకటరామారెడ్డి, శ్రీ కె. మనోహరరావు, (ఎం.ఎల్.సి.) ప్రభృతుల్ని చూడవచ్చు.

దేశంలో ఏమాత్రం కొరత లేదు

"వ్యాపారస్తులదే ప్రస్తుత పరిస్థితి బాధ్యత అంతా" అని శ్రీపాటిల్ ప్రకటన

జయపూర్, అక్టోబరు 1

"దేశంలో పంచదార కొరతగాని ఆహార ధాన్యాల కొరతగాని లేదు" అని కేంద్రాహార మంత్రి శ్రీ ఎస్. కె పాటిల్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

జయపూర్ చామర్స్ - పరిశ్రమల ఛేంబరు 14 వ వార్షిక మహాసభను ప్రారంభిస్తూ శ్రీ పాటిల్ పది పదిహేను సంవత్సరాల క్రితం భారత దేశంలో 9 లక్షల టన్నుల చక్కెర ఉత్పత్తి అయ్యేదనీ అప్పట్లో ఎవ్వరూ దొరకడంలేదనికంప్లెయింటుచేసేవారు కాదనీ యీనాడు 20 లక్షల టన్నుల చక్కెర ఉత్పత్తి అవుతున్నప్పటికీ - అందుకు తగినంతగా జనాభా పెరగకపోయినప్పటికీ-కొద్దిగాఇటీవలఉత్పత్తి తగ్గినంత మాత్రాన పెద్ద గొడవ చేస్తున్నారని అన్నారు.

గడచిన యుద్ధ కాలములో పంచదార దొరకనందున బ్రిటన్‌లో అమెరికాలో చాలా మంది - కోట్ల మంది - చక్కెర వాడకం మానివేశారు. ఐతే మనదేశంలో చక్కెరకొరతకువ్యాపారస్తులది కొనుగోలుదారులది బాధ్యత లేదా? ప్రభుత్వానిదేనా బాధ్యత? దేశంలో పంచదార వ్యాపారస్తుల్ని నాశనం చేయాలని ప్రభుత్వం అనుకోదం లేదు; వారుబలపడాలనీ నిజాయితీతో వ్యాపారం చేయాలనీ కోరుతున్నది. లాభాలు తీసుకోవచ్చు. కాని అవి మితిమీరిన లాభాలు కారాదు. వ్యాపారస్తులు నిజాయితీ తప్పనంత వరకూ ప్రభుత్వ జోక్యం ఉండదు అని శ్రీ పాటిల్ తెలిపారు.

దేశంలో జనాభా కూడా పెరుగుతున్నది; తదనుగుణంగా ఎకరా ఫలసాయాన్ని అధికం చేయడానికి ప్రయత్నించాలి అని ఆయన రైతుల్ని కోరారు. దేశాన్ని పారిశ్రామికీకరించవలసిన మాట వాస్తవమే, అయితే వ్యవసాయాన్ని నాశనం చేసి పరిశ్రమల్ని అభివృద్ధిపరిచేదిలేదు అనికూడా శ్రీ పాటిల్ అన్నారు.

విమానయానరంగంలో ఇండియాది అగ్రస్థానమట

విమానయాన రంగంలో భారత దేశం ప్రపంచంలో ఉత్తమ దేశంగా పరిగణించబడుతున్నట్లు గూడా శ్రీ ఎస్. కె. పాటిల్ న్యూఢిల్లీ ఏరోక్లబ్ రాజస్థాన్ ఫ్లయింగ్ క్లబ్‌ల సంయుక్తాధ్వర్యాన నిన్న జరిగిన నాల్గవజాతీయ వైమానిక విన్యాసాన్ని ప్రారంభిస్తూ చెప్పారు. ఇండియాలో ఉన్న 14 ఫ్లయింగ్ క్లబ్‌లకు చిహ్నాలుగా 14 బెలూన్లను ఆయన విడిచారు. మూడు రోజులు విన్యాసాలు జరిగిన తరువాత రేవు ప్రధాని నెహ్రూ బహుమతులు పంచుతారు.

విమానయానానికి చాల దృఢమైన వారు మానసిక సుస్థిరత గలవారు, సమర్థులు కావాల్సి ఉంటుంది. భారత దేశంలో అటువంటివారు లేకపోలేదు. అందుకనే గడచినకొన్నేళ్ళుగా విమానయానంలో మనదేశంఅగ్రస్థాయినందుకొంటున్నదని శ్రీ పాటిల్ ప్రస్తావించారు. ఒకసారి తాను జెనీవా వద్ద విమానంలోఉండగా వాతావరణంలో పరిస్థితి అస్తవ్యస్తమై తానుప్రయాణం చేస్తున్న భారతీయ విమానం దిగవలసి వచ్చిందనీ తాని ఆ వాతావరణంలో విమానం దిగడం అసాధ్యమౌతుందని నిపుణులు పేర్కొన్నారు గాని రెండు నిముషాల్లో విమానం సురక్షితంగా దిగిందనీ వందమందిలో ఏ ఒక్కరో ఇలా చేయగలరనీ పైలటును తర్వాత ప్రశంసించారనీ శ్రీ పాటిల్ పేర్కొన్నారు.

జంతు దినోత్సవం

ప్రపంచమంతటా అక్టోబరు 4 న జంతు దినోత్సవం జరుగుతుందని మన దేశంలోకూడాజరపాలనీ శ్రీపాటిల్ కోరారు. భూత దయా పరుడయిన సెయింట్ ఫ్రాన్సిస్ ఆఫ్ అస్సీసీజయంతి ఆనాడే అని కూడా శ్రీ పాటిల్ చెప్పారు.

ఇదె విన్నపం

"రోహిణి"

పోకడ తెలియని ప్రతుకులలో
లోకపు పోకడ జత కలచి
నిద్రాణపు జనుల నుద్ధరించి
అమరుడ వయితివి - మహాత్మా!
నివేదన సేయున్నది ఈ నాడు!
వినిపించును గాంధేయుల మనుగోడు
వినిపించునఅన్నార్తులఆంక్రందనవేడు
కనిపించును వ్యామోహపు చీడ
శత్రులు - మిత్రులు - మధ్యస్థులు
వ్యాపారులు - వ్యవహారులు
స్మరియింతురు నీ నామము
పడలింపరు స్వార్థ పరత్వము
+ + + +
దమననీతి దావానలమై
ఆశల రాశానిని పురికొల్పి
జోడించెను పంజా ..... జోలలోనె!
రాజనీతి - రమణ నీతి
మేఘాచ్ఛాదితాంబరాన
మెరపోయన ప్రజ్వరిల్ల
శాంతిపక్షి కెవ్వుమనుచు
గూడువదలి వెదుకసాగె
తావెక్కడ? తనకని భువిలో
విన్నవింప నీకీనాడు
తేలిక పడు బాధిత హృదయం.
బాపూ! ఇదే నా విన్నపం!

చైనాకు భారతకమ్యూనిస్టు ప్రతినిధి వర్గం

పెకింగ్, అక్టోబర్ 1

భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయఘోష్‌నాయకత్వాన ఒక భారత కమ్యూనిస్టు ప్రతినిధివర్గం అక్టోబరు విప్లవదినోత్సవంలో పాల్గొనేందుకు ఇక్కడికి చేరింది.

ఈ ప్రతినిధివర్గంలో భూపేశ్‌గుప్త, ప్రసాదరావు, రమేశ్‌చంద్ర, ఎస్. వి. పరులేకర్ ఉన్నారు.

బోనస్‌గా మూడునెలల వేతనం

పాంగ్లి, సెప్టెం 30

మిరాజ్ తాలూకాగిర్ని కామ్‌గార్ యూనియన్ మరియు మాధవనగర్ కాటన్ మిల్సు యజమానుల మధ్య జరిగిన ఒప్పందాన్ని అనుసరించి దాని పనివారలు 650 మందికి మూడునెలల వేతనాలకు సమానమైన బోనస్ లభించగలదు

రష్యా, చైనా, అఫ్గనిస్థాన్‌లకు పాకిస్తాన్ హెచ్చరిక

కరాచీ, అక్టో 1

పాకిస్తాన్ ఆకాశ పరిధిని ఉల్లంఘిస్తూ విమానాలు ప్రయాణం చేస్తున్నందుకు నిరసిస్తూ పాకిస్తాన్ ప్రభుత్వం రష్యా, అఫ్గనిస్థాన్, ప్రధాన చైనాలకు హెచ్చరిక చేసింది.

కలకత్తాలో తుఫాన్ పరిస్థితి

కలకత్తా, అక్టో 1

కలకత్తా ఆ సమీప ప్రాంతాలలో తుఫాన్ పరిస్థితులు యిప్పటికీ ఉన్నవి. మేఘాలు యింకా ఆవహించి ఉన్నవి. గంటకు 40 మైళ్ళ వేగంలో గాలివీస్తున్నది-

విమానాల రాకపోకలకు అంతరాయం కలిగింది. రోజంతా ఎడతెగకుండా వర్షం పడుతున్నది. అప్పుడప్పుడు భారీ వర్షం పడుతున్నది-

కలకత్తా మైదానం ఒకచిన్నసరస్సువలె ఉన్నది. నగరంలో ట్రామరియు బస్‌ల రాకపోకలు నిన్న సాయంత్రం నుండే నిలిచిపోయినవి. ఈ ఉదయం కొద్దిపాటి బస్‌లు నడిచినవి- కార్యాలయాలకు ఎక్కువమంది హాజరు కాలేదు-

టెలిగ్రాఫ్ తీగలకుకూడ అంతరాయం కలిగింది-

సమితి ఎజెండాలో టిబెట్ సమస్య

సోమవారం సార్వభౌమత్వ పరిశీలన

న్యూయార్క్, అక్టో 1

టిబెట్ సమస్యను ఐక్యరాజ్య సమితి అజెండాలో చేర్చాలని ఐర్లండు, మలయాదేశాలు కావించిన ప్రతిపాదనను పరిశీలించేందుకు ఐక్యరాజ్య సమితి సార్వభౌమత్వ సంఘం సోమవారం నాడు సమావేశం కాగలదని గత రాత్రి ప్రకటించారు-

అసెంబ్లీ అజెండాలో టిబెట్ సమస్య చేర్చబడాలనే సిఫార్సు చేయబడుతుందని తెలుస్తున్నది-

మహత్తరమైన 8 వ సంయుక్త వారం

పద్మినీ పిక్చర్స్

వీరపాండ్య కట్టబ్రహ్మన

[గేవాకలర్ చిత్రము] [తెలుగు]

తా॥ శివాజీగణేశన్, జెమినీగణేశన్, ఎస్. వరలక్ష్మి, పద్మిని, రాగిణి,

నిర్మాత & దర్శకుడు: బి. ఆర్. పంతులు. సంగీతం: వెంకటాచలం.

కమల్ హైదరాబాద్ అజంతా సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 2-30, 6-0 మరియు 9-30 గం॥

మరియు రామా - వరంగల్.

(Trupix) శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

దసరా విడుదల

శ్రీ వెంకటరమణ ఫిలిమ్స్

బాలనాగమ్మ

(తెలుగు)

తా॥ అంజలీదేవి, రాజసులోచన, సూర్యకళ, హేమలత, ఎస్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, రేలంగి, సి. ఎస్. ఆర్.

దర్శకత్వం: వేదాంతం రాఘవయ్య. సంగీతం: టి. వి. రాజు. సంభాషణలు: సముద్రాల జూనియర్.

రాజేశ్వర్ & దీపక్ సికింద్రాబాద్. మహల్ & రాజరాజేశ్వరి హైదరాబాద్. వరంగల్.

[Nima] —శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ విడుదల.

ఇంపైన 10 వ సంయుక్త వారము.

రాజశ్రీ ప్రొడక్షన్స్ "శభాష్ రాముడు"

(తెలుగు)

తా॥ ఎస్. టి. రామారావు, గిరిజ, గుమ్మడి, రమణమూర్తి, రేలంగి.

సాగర్ హైదరాబాదు. & అలంకార్ సికింద్రాబాదు.

ఆటలు: 2-15, 6-00 మరియు 9-30 గం॥

మార్కండేయ- వరంగల్. రమేష్ టాకీస్- నిజామాబాద్.

(Nima) రాజశ్రీ రిలీజ్.

9-10-1959 సా॥ 3-30 గం॥ నుండి విడుదల

ప్యాసా చిత్రనిర్మాతలు మరియొక మహత్తర చిత్రమును సమర్పించుచున్నారు.

గురుదత్ ఫిలిమ్స్ సమర్పించు

కాగజ్ - కె - ఫూల్

[సినిమా స్కోపులో తయారుచేయబడిన ప్రథమ భారతీయ చలనచిత్రం]

తా: వహీదారెహమాన్, గురుదత్, బేబినాజ్, జానీవాకర్.

దర్శకత్వం: గురుదత్. సంగీతం: ఎస్. డి. బర్మన్,

అశోక్ హైదరాబాద్. మనోహర్ సికింద్రాబాద్.

జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

సింగరేణి కాలరీస్ కంపెనీ, లిమిటెడ్.

ప్రకటన

దిగువ వ్యవహారముల చర్చించుటకుగాను సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ యొక్క 39 వ వార్షిక సర్వసభ్య సమావేశమును కంపెనీ రిజిష్టర్డు కార్యాలయం "మెహర్ మంజిల్" బైగంపేట్, హైదరాబాద్-న నందు 27-10-59 మంగళవారం సా॥ 4-00 గం॥ జరుపబడునని ఇందు మూలమున తెలియజేయడమైనది.

1. 1958 నవంబర్ 24 వ తేదీన జరిపిన 37 వ వార్షిక సర్వసభ్య సమావేశముయొక్క సభాచర్యల ధృవీకరణ
2. డైరెక్టర్ రిపోర్టు మరియు 1958 డిశంబర్ 31వ తేదీతో అంతమైన సంవత్సరపు అకౌంట్స్ ఆడిట్ స్టేట్ మెంట్ తీసుకొని పరిశీలించుట.
3. ప్రకటింపబడిన డివిడెండ్ మంజూరి.
4. కంపెనీ డైరెక్టర్లచే చెల్లించబడిన ధర్మములు మరియు విరాళముల గమనించుట.
5. (ఎ) 1956 కంపెనీల చట్టముయొక్క 256 సెక్షనులోని (1) & (2) ప్రకారము రిటైరుకానున్న శ్రీ టి. ఎస్. జగిత్యాని, సి. దామోదర్ రెడ్డి మరియు సయ్యద్ జాజిమ్ స్థానే డైరెక్టర్ల నియామకము అయితే కంపెనీ అసోసియేషన్ ఆర్టికల్స్ యొక్క 93 ఆర్టికల్ ప్రకారము పైన పేర్కొనబడినవారు తిరిగి ఎన్నికకు అర్హులు.
   (బి) కంపెనీ అసోసియేషన్ ఆర్టికల్స్ యొక్క 98 ఆర్టికల్ ప్రకారం రిటైరుకానున్న శ్రీ పి. ఎస్. నాయక్ స్థానే మరో డైరెక్టర్ నియామకము, వీరు తిరిగి ఎన్నికకు అర్హులు.
6. మెసర్స్ ఎస్. బి. బిల్ మోరియా & కంపెనీ ఆడిటర్లను ప్రస్తుత ఆర్థిక సంవత్సరమునకు రు. 7,000/- ప్రయాణపు ఖర్చులు మరియు సాదరుఖర్చులు కాని ఇతర ఖర్చులు కలిసి చెల్లించుటకుగాను 1956 కంపెనీల చట్టముయొక్క 619(2) సెక్షనుప్రకారము కేంద్ర ప్రభుత్వ మంజూరి కోరనైనది.
7. బైర్మన్ చే తేబడు యితర వ్యవహారముల పరిష్కరించుటకు.

గమనిక:- 1. డివిడెండ్ నిర్ణయముకొరకు 1959 అక్టోబర్ 14 వ తేదీ నుండి 27 వ తేదీవరకు (రెండు రోజులు కలిపి) కంపెనీయొక్క ట్రాన్స్ఫర్ పుస్తకములు మూసియుంచబడును.
2. డైరెక్టర్లకు డివిడెంట్ వారెంట్లు 27-11-1959 న పోస్టు చేయుటకు సిఫారసు అంగీకరించనైనది.
3. వాటాదారులు తాము అడ్రసు మార్చియున్నయెడల అట్టి దానిని కంపెనీకి వెంటనే తెలియజేయవలెను.
4. సభ్యుడు సమావేశమునకు హాజరయి, వోటుచేయ వచ్చును. లేక తనకుబదులు సమావేశమునకు హాజరయి వోటు చేయుటకు ప్రాక్సీని నియమించుకోవచ్చును. అయితే అట్టి ప్రాక్సీసభ్యుడై వుండ నవసరములేదు.

బోర్డు అనుమతిన,
ఆర్. ద్వారకప్రసాద్,
సెక్రెటరి,
సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్.

"మెహర్ మంజిల్"
బైగంపేట్ P.O.
హైదరాబాద్(A.P)
28-9-1959.

వాల్గవ అడిషినల్ జడ్జికోర్టు
సిటి సివిల్ కోర్టు, హైదరాబాద్

రాజారాంరావ్ రావు VS [రామమ్మ ఎల్. ఆర్. ఆఫ్ లేటు వి. రంగారెడ్డి]
ఎగ్జిక్యూషన్ నెం. 34 ఆఫ్ 1958

వేలం ప్రకటన

హైదరాబాద్‌లోని సిటి సివిల్ కోర్టుయొక్క వాల్గవ అడిషినల్ జడ్జివారు పై కేసులో ఇచ్చిన ఉత్తర్వుల ననుసరించి ఇదివరలో డిప్యూటి ఎక్సైజ్ కమిషనర్ గా పనిచేసిన లేటు వి. రంగారెడ్డిగారికి చెందిన ఈ దిగువ చెప్పబడిన ఆస్తి 1959 సం॥ నవంబరు 6వ తేది [శుక్రవారము] ఉ॥ 10-00 గంటలకు హైదరాబాద్ జిల్లా తూర్పు తాలూకాకు చెందిన ఉప్పల్ ఖాల్సావద్ద [ఆస్తిఉన్న ప్రదేశమున] బహిరంగవేలము చేయబడునని ఇందుమూలముగా తెలియ చేయడమైనది.

వేలం చేయబడు ఆస్తి వివరములు } హైదరాబాద్ జిల్లా, తూర్పు తాలూకా, ఉప్పల్ ఖాల్సా గ్రామమునకు చెందిన స॥నె॥ 68 నుండి 75 వరకుగల వ్యవసాయపు భూములు.
[మొత్తము భూమి 19 ఎకరముల 30 గుంటలు].
[సంవత్సరపు శిస్తు రు. 222-75 న.పై.]

మిగతా వివరములు ఈ క్రింది వారినుండి పొందగలరు.
తేది 29-9-1959
ఉమాకాంత్ నాయక్
బి. ఏ. యల్. యల్. బి.
అడ్వొకేట్,
రెడ్డి హాస్టల్ ఎదుట ఆబిడ్ రోడ్, హైదరాబాద్.

జ్ఞాపకం ఉంచుకోడం తేలికే . . .
శ్రీ గజానన్ స్టోర్స్
సుల్తాన్‌బజార్, చౌరస్తా, హైదరాబాద్.
అన్ని రకాల
చీరెలు * బట్టలు * స్టెయిన్‌లెస్‌స్టీల్ పాత్రలు
దసరా - దీపావళికి
తగ్గింపు రేట్లు
వచ్చి చూడండి.
A.A.

5 వ వారము
కుటుంబములకు ఉత్తమగాథ.
సిప్పీ ఫిలిమ్స్ సమర్పించు
* భాయ్ బహెన్ *
తారలు: దేశిఇరాని- బేబీనాజ్- నిషి- రెహమాన్- నిలోఫర్- అన్వర్ హుసేన్. షమ్మి అండ్ జానీవాకర్-
కథ & దర్శకత్వం: ఓ. పి. సిప్పి.
సంగీతం: ఎస్. దత్తా.
అశోక్ - హైదరాబాద్.
ఆటలు:- 3-30, 6-30, 9-30 గం॥
(Trupix) విజయ రిలీజ్.

Edited Printedand publishedbyN NarothamReddy M. A. for the Golkonda Publicatons Ltd at the Golkonda Patrika PrintingPress Hyderabad (A.P)

రేడియో కార్యక్రమం

హైదరాబాద్-(ఎ)

శనివారం, అక్టోబర్ 3
405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్ (భ) 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని; దేవీ నవరాత్రి కీర్తనలు [భ], 7-00 శె. వా. 7-15 సరస్వతుల వెంకటరావు [విజయవాడనుండి రిలే] 7-45 సంగీతశిక్షణ 8-00 ఆం- వా, 8-15 హిం.వా, 8-30 బాలానందం చిన్నపిల్లల కార్యక్రమము, రారండి, గాంధీ శాంతి జోకాలు, ఈ కథ విన్నారా? మీ పక పకలు, 9-00 వార్తాసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, తెలుగు నీడలు: పాటకథ సినీగీతి [భ] 1-00 వనితావాణి [విజయవాడ నుండి రిలే] 1-30 లలితసంగీత్; ఎ. వి- సావిత్రి 1-50 శె.వా, 2-00 పయొలిన్: నిలయ విద్వాంసుడు 2-10 ఉ-వా, 2-20 బొమ్మరిల్లు పిల్లల కార్యక్రమము [విజయవాడ నుండి రిలే] 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నగరవాణి, కవితాంజలి: పద్యపఠనము, పరిచయ పంథాసుధ: విద్యార్థిలో లలిత సంగీతం 7-00 శె-వా, 7-15 ఘజల్ [ఎ.భ], 7-30 కార్మికము: ప్రాచీన విద్యాపీఠము ప్రసంగము [విజయవాడనుండి రిలే] 7-40 స్వీయ కవిత: జగన్నాథ్ ఆజాద్ 7-50 ప్రోతల ఉత్తరాలకు జవాబులు 8-00 ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తులు, ఆంగ్లప్రసంగం 8-15 ఎల్. రాయన్న: క్లాసికెట్ 8-30 రేడియో న్యూస్ రీల్ 8-40 విరామసంగీతం [భ], 8-45 సుగమ్‌సంగీత్ [భ], 9-00 ఆం వా, 9-15ఉ వా, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము (ఢిల్లీనుండి రిలే) 11-00 వాతావరణ సూచన,ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

42.02 మీ [7140 కిలోసై]

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 9.00 ప్రసార సమాప్తి.

30 86 మీ [9720 కిలోసై]

మ॥ 12-30 హైదరాబాద్ ఎవలె 2-10 పయొలిన్: నిలయ విద్వాంసుడు 2-20 హైదరాబాద్ ఎ వలె 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60-14 మీ [4988 కిలోసై]

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము జానపద గేయము, విశాస వీచికలు, నేటి మేటిరైతు, బుర్రకథ, విజ్ఞాన తరంగాలు, ప్రసంగము, మావూరు, రైతుకథ. ఫిల్మ్ పాట, మార్కెట్ సమీక్ష ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 శె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, విశేషాలేమిటి? చేవల పెంపకము, సూచనలు 7-30 హైదరాబాదు ఎ వలె 7-40 ఎ. వి. సావిత్రి: లలిత్ సంగీత్ 7-50 హైదరాబాద్ ఎ వలె 9-15 హాస్యవల్లరి, వర ఫలము నాటిక 11-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు [840 కిలోసై]

ఉ॥ 6-30 శుభోదయం ప్రసార విశేషాలు, వాద్యసంగీతం 6-40 భక్తి రంజని [హైదరాబాదు నుండి రిలే] 7-00 శె. వా, 7-15 సరస్వతుల వెంకటరావు 7-45 సంగీత శిక్షణ 8-00 ఆం-వా, 8-15 హిం. వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము [హైదరాబాద్ నుండి రిలే] 1-00 వనితావాణి, ఓ మహాత్మా పాట, పాటలలో బోటులు, బాల వాగమ్మ, ప్రసంగము, బాల విహార్, చెప్తా వింటారా, మంగళం, 1-30 లలిత సంగీతం [భ] 1-50 శె. వా 2-00 పిల్లల కార్యక్రమము, సంగీత శిక్షణ, చిలకపలుకులు, 2-20 బొమ్మరిల్లు చిన్న పిల్లల కార్యక్రమము, రారండి, తపాలావంచి, ఆటపాటలు, ఒక్కదమ్మిడి: గాంధీ గాథ రూపకం, బాల బృందం, మన పాట, సెలవు 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 శె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-30 శాస్త్రీయము: ప్రాచీన విద్యాపీఠము ప్రసంగం 7-40 ఫిల్మ్‌సంగీతం [భ], 8-00 సరస్వతుల వెంకటరావు 8-30 రేడియో న్యూస్ రీల్ 8-40 సుగమ్ సంగీత్ [భ] 9-00 ఆం వా, 9-15 హాస్యవల్లరి [హైదరాబాద్ నుండి రిలే] 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము (ఢిల్లీనుండి రిలే) 11 00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

నగరంలో మెహతర్ల పరిస్థితి

డ్రెయినేజి నెక్షన్లు ఇవ్వడంపట్ల శ్రద్ధ వహించవలసిన ఆవశ్యకత

హైదరాబాద్, అ 1

హైదరాబాద్ నగరంలో ప్రధానమైన రహదార్లు, పార్కులు బాగు చేయడానికి చూపబడుతున్న శ్రద్ధ ప్రాథమికారోగ్యమునకు ప్రధానమైన పాయిఖానాలను అభివృద్ధిపరచడానికి చూపబడడంలేదని మెహతర్ల పరిస్థితుల విచారణ ఉపసంఘ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఆర్. మల్కానీ నిన్న హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు చెప్పారు

నిన్న యీ ఉపసంఘం నగరంలో పర్యటించారు.

హైదరాబాదులో లక్షన్నర గృహాలుంటే 15 వేల ఇండ్లకు మాత్రమే అండర్ గ్రౌండ్ డ్రెయినేజి నెక్షన్లున్నాయనీ మిగిలిన ఇండ్ల శోచ్య పరిస్థితి చాల విచారణీయ పరిస్థితిలో ఉంటున్నదనీ శ్రీ మల్కానీ అన్నారు. హైదరాబాద్‌తో పోల్చితే సికింద్రాబాద్ కొంత మెరుగుగా ఉందనీ శ్రీ మల్కానీ అన్నారు- ఈ పరిస్థితిని బాగుపరచి మెహతర్లకు ఎక్కువ సౌకర్యాలు కల్పించాల్సిందిగా యన కోరారు.

ఉపసంఘ సభ్యుడు శ్రీ కె.ఎల్- వాల్మీకి హైదరాబాద్ కార్పొరేషన్ కన్సర్వెన్సీ పన్నుగా వసూలు చేస్తున్న దానిలో పదోవంతైనా మెహతర్ల అభివృద్ధికి ఖర్చుచేయడం లేదన్నారు- దాని కోసం కేటాయించిన యిచ్చిన పరిస్థితి కొంత బాగున్నట్లు అగుపిస్తూవుంది. డ్రెయినేజి నెక్షన్ల విషయమై కార్పొరేషన్ శ్రద్ధ వహించాలని ఆయన కోరారు. చౌరాస్తాల్లుగా, స్వీపర్లుగా, చపాసీలుగా మెహతర్లకు పదోన్నతి చూపాలని కూడా ఆయన సూచించారు.

శ్రీ పి-ఎస్- రాజభోజ్ కూడా కొన్ని సూచనలు చేశారు.

కార్పొరేషన్ అధికారులు తమ సమస్యలను తామెదుర్కొంటలసిన పరిస్థితులను ప్రస్తావించి ఆరోగ్యపరిస్థితుల అభివృద్ధికి తమ ఆతురతను వెల్లడించారు.

మెహతర్లు: ఒక విచిత్ర సంఘటన నగరంలో అనేకగృహాలకు డ్రెయినేజి కనెక్షన్లు లేకపోవడం వల్ల చాలమంది గృహ యజమానులు, ప్రజలు మెహతర్ల దయాదాక్షిణ్యాలమీద ఆధారపడవలసిన పరిస్థితి ఉంది- ఈ పరిస్థితిని దుర్లక్ష్యంగా గమనించిన మెహతర్లు కార్పొరేషన్ జీతాలే కాక ఇంటి యజమానినుండ వారి ఇష్టం వచ్చినంత వసూలుచేయడం పరిపాటి అయింది. ఈ వసూళ్ళు బహిరంగ వసూళ్ళే- ప్రతిదిన అవస్థకతవల్ల ప్రజలు మెహతర్లు కోరినంత ఇవ్వక తప్పడంలేదు-ఈస్థితివల్ల మెహతర్లలో నిర్లక్ష్య దృష్టి, మర్యాదా విహీనత పెచ్చుమీరిపోతున్న విషయం కూడా పలువురు గమనించినప్పటికీ ఏమీ చేయజాలని స్థితి ఎదురవుతున్నది-

నేడు కార్మికార్ చౌరాస్తా వద్ద ఒక విచిత్ర సంఘటన జరిగింది- దీన్ని బట్టి మెహతర్ల పరిస్థితి దయనీయంగా మారింది లేదని అర్థం కాగలదు-

ఒక అడమెహతర్ గూ ఉదయం కార్మికార్ చౌరాస్తావద్దగల రెండు ఇండ్ల వారి గుమ్మాలలో తన బక్కెట్‌లోని "మైల" కుమ్మరించింది- దానికి కారణం ఆఇంటిపిల్లలు రోడ్డు ప్రక్కల కాలానికి వెళ్ళారట- [చాల ఇళ్ళకు పాయిఖానాలు కూడా లేవు-] ఆ ఇంటివారినుండి డబ్బు వసూలు చేయలేక ఆ మెహతర్ అవని చేసినదని తోస్తున్నది- అలాచేయడం న్యాయం కాదని చెప్పవచ్చిన ఆ యింటి వ్యక్తిని తన బక్కెట్‌లోని మైలలో ముంచిన చీపురుతో కొట్టినది కూడా! ఇంకా మాట్లాడితే బక్కెట్ నెత్తిన కుమ్మరించువేమోననివ్వరుమాట్లాడలేదు!!

ఇటువంటి పరిస్థితుల దృష్ట్యా మెహతర్ల సమస్య నగరంలో తొలగించి సాధ్యమైనంత త్వరలో డ్రెయినేజి కనెక్షన్లు ఇవ్వడానికి కార్పొరేషన్ శ్రద్ధ వహించడం మంచిదని సూచించబడుతున్నది-

ప్రపంచంలో వ్యవసాయోత్పత్తి పెరుగుదల

అయినా తిండిగింజల ధరలు తగ్గలేదని వివరణ

రోం, అక్టో 1

1958-59లో మొత్తం ప్రపంచంలో వ్యవసాయోత్పత్తి అంతకుముందు సంవత్సరంకంటె 4 శాతం పెరిగిందనీ, అయితే దీనిలో చాలభాగం వినియోగించబడలేదనీ, ఐక్యరాజ్య సమితి ఆహార, వ్యవసాయసంస్థ శాస్త్రీయ నివేదికలో పేర్కొన్నది.

అమెరికాలో గోధుమలు, కాఫీ, [illegible] ఉత్పత్తిపెరుగుదల ధరలపెరుగుదలను అరికట్టలేకపోయిందని ఆనివేదికలో పేర్కొనబడింది. అభివృద్ధి చెందని దేశాలలో యీఅంశం మరీ ప్రస్ఫుటంగా గోచరిస్తున్నది,

---

ఆనంద ఆశ్రమ వాసులగు మాతా కృష్ణాబాయి జన్మ దినోత్సవం అక్టోబరు నెల 2 వ తేది శుక్రవారమున కేన్సరు హాస్పటలు వెనుకనున్న దుర్గానివాసము (రాణి లలితాదేవి గారి భవనం)నందు జరుపబడును. ఉ॥ నుండి 3 వ తేది ఉ॥ 8 గంటల వరకు అఖండనామకీర్తనముజరుగును.

వా గోదవ:

ప్రభుతామకరిగ్రసిత ప్రజేంద్రుని మొర

"శ్రీ కాళోజి"

బాపూ! నువ్వేడున్నావు బాపు?
చూపూ మాకెవడున్నాడు బాపు?
నీవుపుట్టిన రోజని అంటారు నేడు
నేను చెప్పదలచినాను
మా లోకం గోడు.
నీవు పోయిన పన్నెండో దీయేడు
నీవే కాదు మాకు దేవుడుకూడా లేడు
సర్వం బ్రైవాధీనం నువ్వున్నప్పుడు
సర్వం ప్రభుత్వాధీనం ఇప్పుడు.
పాల పండ్లూడని పన్నెండేళ్ల ప్రభుత్వం
బైటపెట్టింది మేటిరాజకీయ తత్వం
దాటేస్తున్నది బాహాటంగా
గొప్పను కొని
బ్రైవాధీనసిద్ధాంతంది వాలాతీసిందని
"సర్వం ప్రభుత్వాధీనం" అని
"స్వపురుషార్థం అక్కరలే"దని
చస్తున్నాము చంపి-కానరావు
చచ్చి బతికిపోయినావు నీవు.
... ...
తరలి పోతున్నాయి మరలు
భూమి పట్టువీడి
మరలి వస్తున్నాయి రవిచంద్రులలో
మాటలాడి
చంద్రయ్య చలవకు సూరయ్య
వేడికి కూడ
సాధ్యంకాదట మానవునికి
కలుగజేయ పీడ
అందని చందమామ చెవను చిటికేసి
అందించింది మర పుడమివానుకమోసి
కూడి ఆడుకొంటున్నాయి
విరోధ గవాలు
కూడదని వదలివేసి ఆగవాలు.
రోజురోజికి చెప్పివేమి రాజాజీ
రాజీకి రానివాని మాట మాజి
బాపూజీపేర కాళోజీ పంపినజాబు
లోపల దేశపు దుఃఖం
బైట నవ్వుల గిలాబు
నిజంబాపూ! నిజం నేను ప్రవాసిదంశా
నిజం
నీవు కనుకోక బండారు నాయకుని
తట్టి బుజం
పొరుగింట పెద్ద మనిషి
నీకడకే వస్తున్నాడు
మర తుపాకి యానంలో
నా ఉత్తరం తెస్తున్నాడు
ప్రభుతామకరిగనిత ప్రజేందుని మొర
ప్రాచాలు కావుల్ తప్పినాయి రాదారి

సింహళంలో నెల దినాల విచారం

కొలంబో, అక్టో 1

సింహళ ప్రభుత్వం అక్టోబరు 26 వరకు శ్రీ బండారు నాయకే హత్య పట్ల విషాద సూచకంగా సంస్మరణం ప్రకటించింది-

ప్రతి సెప్టెంబరు 26 న సింహళంలో సెలవు ప్రకటించాలనికూడా ఆలోచించబడుతున్నది.

న్యూయార్క్ ప్రత్తి

న్యూయార్క్, అక్టోబరు 1		
ప్రారంభం	32-	17
ముగింపు	32-	11

స్థానికవార్తలు

2- 10- 59 శుక్రవారం

సా॥ 6-45 గంటలకు గాంధిజయంతి సందర్భమున కృష్ణదేవరాయ భాషా నిలయంలో బహిరంగసభ జరుగును- అయ్యదేవర కాళేశ్వరరావుగారు అధ్యక్షులుగాను, ఉపన్యాసకులుగా కొమరగిరి నారాయణరావు, శ్రీమతి జ్ఞానకుమారి పాండా, గోపాల్ రావు ఎక్బోటే, స్వామి రామానందతీర్థ శ్రీ రామకృష్ణధూత్ జీ మున్నగువారు పాల్గొంటారు-

ఆంధ్రప్రదేశ్ స్టేటు ఫైనాన్షియల్ కార్పొరేషన్ డైరెక్టరు శ్రీ బిక్కిని వెంకటరత్నాన్ని ప్రభుత్వం బోర్డాఫ్ డైరెక్టర్ల వైర్ మన్ గా నామినేటు చేసినది.

హైదరాబాదు జిల్లా కలక్టర్ ఎన్- కె- గురుస్వామి లేబరు కమిషనర్ గానియమించబడినాడు. కర్నూల్ కలక్టర్ గాఉన్న బి-ఎఫ్-రిత్యా గురుస్వామిస్థానే హైదరాబాదు కలక్టర్ గా ట్రాన్సఫర్ చేయబడినారు-

---

ఏలూరు మున్సిపల్ ఎన్నికలలో కమ్యూనిస్టుల విజయం

మొత్తము 32 స్థానాలలో 17 స్థానాల కైవసం

ఏలూరు, అక్టో 1

కమ్యూనిస్టులు, కమ్యూనిస్టు బలపర్చినస్వతంత్రులు కలసి యీసారికూడ ఏలూరు మునిసిపల్ ఎన్నికలలో గెల్పును సాధించారు-

మొత్తం 32 స్థానాలుగల కౌన్సిల్‌లో కమ్యూనిస్టులు, వారిని బలపరిచేవారు 17 గురు ఎన్నుకోబడినారు- కాంగ్రెసు పార్టీ అధికారికంగా ఎన్నికలలో పోటీచేయలేదు- కాని స్వతంత్రులుగా పోటీచేసిన కాంగ్రెస్ వారు 11 స్థానాల్ని పొందారు- మిగిలిన 4 స్థానాలూ ఏపార్టీకి చెందని స్వతంత్రులకు లభించినవి-

గతసారికూడ కమ్యూనిస్టులే గెలుపొంది మునిసిపాల్టీలో అధికారాన్ని నిర్వహించారు-

హరిజనులకు రిజర్వు చేయబడిన రెండుస్థానాలూ కమ్యూనిస్టులకే లభించినవి- మహిళలకు కేటాయించబడిన రెండుస్థానాలలో ఒకటి కమ్యూనిస్టుకు, రెండవది కాంగ్రెసుకులభించినవి

ఆర్థికశాఖ కార్యదర్శి ఇంట వజ్రాల నగల చోరీ ప్రయత్నం

చదువుకొన్న గొప్పఇంటి యువకుని అరెస్టు

హైదరాబాద్, అక్టో 1

సింహాలవలె నిలబడే వాళ్లు అల్సేషియన్ కుక్కల కళ్లబడకుండా ఎలాగో రాష్ట్ర ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ దామోదర రెడ్డి ఇంట ప్రవేశించి శ్రీ కరతోషి అను ఒక గొప్ప ఇంటియువకుడు 30 వేల విలువగల వజ్రాల నగలు అపహరించి పారిపోతుండగా నల్గురు పోలీసులు వెంటబడి నగలతో పాటు పట్టుకున్నారు-

ఈ చోరీ ప్రయత్నం సెప్టెంబరు 29వ తేదీరాత్రి జరిగింది- శ్రీ దామోదర రెడ్డి ప్రయివరు దొంగను పసికట్టి కేకలువేశాడు- ఆ కేకలకు దొంగపారిపోతుండగా లీటుడ్యూటీలోఉన్న నల్గురు కానిస్టేబిల్స్ విని నాల్గుప్రక్కలకు పరిగెత్తి దొంగను నగలతోసహా పట్టుకున్నారు-

ఈ దొంగపేరు వ్రాకర తోషి- నాగపూర్‌లో కాలేజిలో చదివిన యువకుడు- అక్కడి నుండి వచ్చి చిక్కడపల్లిలో నివాసం ఏర్పరచుకున్నాడట- ఇక్కడాతడు కాస్మెటిక్స్ వ్యాపారం జరుపుతాడట- పైగా పెద్ద వ్యాపారస్తుని కుమారుడని కూడా తెలుస్తున్నది-

అల్సేషియన్ కుక్కలు వాళ్లింటిని తప్పించుకొని ఆతడెలా ఇంట ప్రవేశించాడా అని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు-

.....

తెలంగాణాలోని కాంపౌండర్లు

ఇండియన్ మెడిసిన్ డిపార్టుమెంటు ఎన్-జి-ఓల సంఘ కార్యవర్గం అభ్యర్థన

హైదరాబాద్, అక్టో 1

ప్రస్తుతం సర్వీసులోగల తెలంగాణాలోని కాంపౌండర్ల విషయమై మెట్రిక్ ఉత్తీర్ణత నిబంధనను సడలించాలని కోరుకూ ఇండియన్ మెడిసిన్ డిపార్టుమెంటు ఎన్-జి-ఓల సంఘ కార్యవర్గం ఒక తీర్మానాన్ని చేసినది.

ఈ తీర్మానంలో వాన్ మెట్రిక్ కాంపౌండర్ అనుగూడారు 50-120 స్కేలు యివ్వబడాలనిరోరింది ఇంకా అక్టింగ్ అప్పర్ డివిజన్ క్లర్కులకు రు. 90-180 స్కేలు ఇవ్వబడాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించింది।

దసరా - దీపావళి తగ్గింపు రేట్లు
బనారస్ - కాటన్ అండ్ టిస్యూ
కంచి అండ్ మైసూరు సిల్కులు
లక్నో ఆర్ట్ వర్క్ అండ్ బొంబాయి ప్రింట్లు
చీరెలు
అన్ని 12 న్నర శాతం తగ్గింపు
ఎం. బి. సంఘి
పత్తర్ గట్టి, (ఫోన్ నెం. 5651) హైదరాబాద్.
(A. A)

నేడు మధ్యాహ్నం 12-30 నుండి ప్యాలెస్‌లో విడుదల.
భారత భూమిలో విదేశీ భావుటాలు కాలుపెట్టుటకు వీలులేదని శపథముచేసిన స్వాతంత్ర్య సమరయోధుని వీరోచిత గాథ-
బక్షీజంగ్ బహదూర్ వారి
టిప్పు సుల్తాన్
తా. జైరాజ్, అనితగుహ, సురేష్, కృష్ణకుమారి, రూప్‌మాల, నూతనవటి, జీత్‌మాల.
దర్శకత్వం: జగ్‌దీశ్ గౌతం.
సంగీతం: ఎస్. డి. బాటిష్.
ప్యాలెస్ హైదరాబాద్. & మనోహర్ సికింద్రాబాద్.
శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30 గం॥
శుక్ర, శని, ఆదివారములు 8 ఆటలు: 8-30, 6-30, 9-30 గం॥
ప్యాలెస్‌లో అక్టోబర్ 5 నుండి 8 వరకు. ప్రతిరోజు సా॥ 3-30 గం॥ మ్యాటినీలు
మరియు లక్ష్మి - వరంగల్. త్వరలో: లిబర్టీ- నాందేడ్.
హాన్స్ పిక్చర్స్ విడుదల.

అందమైన 6 వ వారము.
-: తారాగణం :-
జమున, సూర్యకాంతం, నాగయ్య, గుమ్మడి, రాజసాల, బాలకృష్ణ, సత్యనారాయణ, రమణారెడ్డి.
చందమామ వారి
సీతారామయ్యగారు

సెలక్టు టాకీస్
బొల్లారం.
(పూర్తి విడుదల)